

ప్రజాస్పూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY


తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | బుధవారం 30-09-2026 | సంపుటి - 31 | సంచిక - 128 | రూ : 4 | పేజీలు: 8

కొత్త సైబర్ మోసం
ఉన్నత విద్యావంతులే లక్ష్యం

- బాధితుల్లో ఐటీ నిపుణులు, డాక్టర్లు, బ్యాంకు ఉద్యోగులు
- ఐఐటీ మద్రాస్ అధ్యయనంలో వెల్లడైన కీలక వాస్తవాలు
- మానసిక ఒత్తిడిలో ఉన్నవారినే లక్ష్యంగా చేసుకుంటున్న కేటుగాళ్లు
- డిజిటల్ అక్షరాస్యత మోసాల నుంచి రక్షించలేదన్న నివేదిక



సైబర్ ఆర్థిక మోసాల బారిన కేవలం నిరక్షరాస్యులు, అవగాహన లేని వారు మాత్రమే పడతారనే అపోహను ఐఐటీ మద్రాస్ తాజా అధ్యయనం పటాపంచలు చేసింది. ఉన్నత విద్యావంతులు, డిజిటల్ పరిజ్ఞానం కలిగిన ఉద్యోగులు సైతం పెద్ద సంఖ్యలో ఈ మోసాలకు గురవుతున్నారని ఈ పరిశోధన స్పష్టం చేసింది. కేవలం డిజిటల్ అక్షరాస్యత కలిగి ఉండటం ఒక్కటే సైబర్ నేరాల నుంచి పూర్తి రక్షణ కల్పించలేదని ఈ నివేదిక తేల్చి చెప్పింది. ఐఐటీ మద్రాస్‌కు చెందిన విశ్రాంత ఐపీఎస్ అధికారి, ప్రొఫెసర్ పి. కందస్వామి, ప్రొఫెసర్ నందన్ సుదర్శనం నేతృత్వంలో ఈ అధ్యయనం సాగింది. ఇందుకోసం చెన్నై, బెంగళూరు, హైదరాబాద్, ఢిల్లీ, ముంబై వంటి నగరాల్లోని బాధితులపై సర్వే నిర్వహించారు. బాధితుల్లో ఐటీ నిపుణులు, బ్యాంకు ఉద్యోగులు, వైద్యులు, ఆర్థిక రంగ నిపుణులు, ప్రభుత్వ అధికారులతో పాటు సైబర్ సెక్యూరిటీ తరువాయి 2లో

ఏడాదిలో పేదలకు
రూ.కోటి విలువైన ఫ్లాట్

ఇందిరమ్మ టవర్స్‌కు శంకుస్థాపనలో మంత్రి పొంగులేటి



రెడ్‌హిల్స్: పేదలు తమ జీవితకాలంలో సొంత ఇల్లు చూస్తామో లేదో అని ఆవేదన చెందుతుంటారని, వారి కలను సాకారం చేయడమే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజాప్రభుత్వం ముందున్న లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్ నాంపల్లి నియోజకవర్గం రెడ్‌హిల్స్‌లో సుమారు ఐదు ఎకరాల్లో 480 ఫ్లాట్లతో నిర్మించనున్న 'ఇందిరమ్మ టవర్స్' నిర్మాణానికి మంత్రి అజారుద్దీన్‌తో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 'ఏడాదిలోపే ఇందిరమ్మ టవర్స్ నిర్మాణం పూర్తి చేసి పేదలకు రూ.80 లక్షల నుంచి రూ.కోటి విలువ చేసే ఫ్లాట్ తాళాలు అందిస్తాం. క్యూర్ ప్రాంతంలో ప్రభుత్వానికి సంబంధించిన వివిధ శాఖల భూములను గుర్తించి, వాటిని గృహ నిర్మాణశాఖకు బదలాయించి పేదల కోసం జీ+10 అంతస్తుల అపార్ట్‌మెంట్‌లు (టవర్లు) నిర్మించాలని సంకల్పించాం. రిజిస్ట్రేషన్ ఛార్జీలు లేకుండానే నేరుగా లబ్ధిదారుల పేరిట రిజిస్ట్రేషన్ తరువాయి 2లో

రైతు బజార్లలో రూ. 35కే కిలో ఉల్లి

- ఉల్లి ధరల నియంత్రణపై ప్రభుత్వం దృష్టి
- రైతు బజార్లలో కిలో ఉల్లి రూ. 35కే విక్రయం
- మొదటి దశలో విజయవాడలో రేపటి నుంచి అమ్మకాలు
- కుటుంబానికి నెలకు 2 కిలోల చొప్పున పంపిణీ



సామాన్యులకు ఊరటనిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బహిరంగ మార్కెట్‌లో పెరుగుతున్న ఉల్లి ధరల నుంచి ప్రజలకు ఉపశమనం కల్పించేందుకు రైతు బజార్లలో కిలో ఉల్లిపాయలను రూ. 35కే సబ్సిడీ ధరతో విక్రయించనున్నారు. తొలిదశలో భాగంగా రేపటి (సెప్టెంబర్ 30) నుంచి విజయవాడలోని అన్ని రైతు బజార్లలో ఈ విక్రయాలు ప్రారంభం కానున్నాయి. ఈ విక్రయాల కోసం ఆధార్ లేదా రేషన్ కార్డును ప్రామాణికంగా తీసుకోనున్నారు. దీని ద్వారా ప్రతి కుటుంబానికి నెలకు 2 కిలోల వరకు సబ్సిడీ ఉల్లిపాయలు అందజేస్తారు. సామాన్యులపై పెరుగుతున్న ఉల్లి ధరల భారాన్ని తగ్గించాలనే లక్ష్యంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. విజయవాడలో లభించే స్పందన, డిమాండ్‌ను బట్టి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని రైతు బజార్లకు ఈ పథకాన్ని విస్తరించాలని తరువాయి 2లో



యుద్ధ సన్నద్ధత
క్షిపణుల నిల్వపై భారత్ నజర్

- క్షిపణుల తయారీలోకి ప్రైవేట్ కంపెనీలు
- ప్రతి వ్యవస్థకు ఇద్దరు ఉత్పత్తి భాగస్వాములు
- యుద్ధ సమయంలో ఉత్పత్తికి ప్రత్యామ్నాయం
- డీఆర్‌డీవో టెక్నాలజీ బదిలీకి అనుమతి
- సరఫరా సమయం మెరుగుపడొచ్చని నివేదిక

యుద్ధ సమయంలో ఆయుధాల కొరత ఏర్పడితే ఎంత అధునాతన క్షిపణులు ఉన్నా ప్రయోజనం ఉండదు. అందుకే భారత్ క్షిపణుల తయారీలో కీలక మార్పు చేస్తోంది. ఇప్పటివరకు ప్రభుత్వ రంగ సంస్థల ఆధిపత్యంలో ఉన్న ఈ రంగంలోకి ప్రైవేట్ కంపెనీలను కూడా తీసుకొస్తోంది. తరువాయి 2లో

స్పామ్ కాల్స్‌కు చెక్
రంగంలోకి 'ట్రాయ్'!

- ఫిర్యాదు లేకున్నా ఏఐ సాయంతో స్పామర్లను గుర్తించనున్న టెల్కోలు
- తొలిసారి పట్టుబడితే 15 రోజులు ఔట్‌గోయింగ్ కాల్స్ నిలిపివేత
- పదేపదే చేస్తే ఏడాది పాటు బ్లాక్‌లిస్ట్, కొత్త కనెక్షన్ బంద్

అనవసర స్పామ్ కాల్స్‌తో విసిగిపోతున్న మొబైల్ వినియోగదారులకు ఊరటనిచ్చేలా టెలికాం తరువాయి 2లో

TRAI



రైల్వే అలర్ట్:
ప్రయాణానికి ఈ ఐడీలు ఉండాల్సిందే!

- అక్టోబర్ 1 నుంచి 31 వరకు రైల్వే స్పెషల్ టికెట్ తనిఖీ డ్రైవ్
- రాయితీ, కోటా, గ్రూప్ టికెట్లపై ప్రత్యేకంగా దృష్టి
- ప్రయాణ సమయంలో ఒరిజినల్ ఐడీ కార్డు తప్పనిసరి
- సరైన పత్రాలు లేకుంటే కనీస జరిమానా రూ.500

రైల్వే ప్రయాణికులకు ముఖ్య గమనిక. అక్రమ, అనధికార ప్రయాణాలకు అడ్డుకట్ట వేసేందుకు సెంట్రల్ రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. అక్టోబర్ 1 నుంచి 31వ తేదీ వరకు నెల రోజుల పాటు ప్రత్యేక టికెట్ తనిఖీ డ్రైవ్ నిర్వహించనున్నట్లు ప్రకటించింది. ఈ తనిఖీలు రైల్వే స్టేషన్లతో పాటు లోకల్ రైళ్లలోనూ విస్తృతంగా కొనసాగనున్నా తరువాయి 2లో

ప్రైవేట్ పరం కానున్న
తిరుపతి విమానాశ్రయం

- 11 విమానాశ్రయాల ప్రైవేటీకరణకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం
- తమిళనాడులోని తిరుచ్చితో తిరుపతి ఎయిర్‌పోర్ట్ బండ్లింగ్
- పీపీపీ పద్ధతిలో ప్రైవేటుకు నిర్వహణ బాధ్యతలు



2లో

ఉగ్రవాదంపై రాజీపడం
అమెరికాకు జైశంకర్ స్పష్టీకరణ

- ఉగ్రవాదంపై భాగస్వాముల వైఖరి సంబంధాలను ప్రభావితం చేస్తుందన్న జైశంకర్
- తమ ప్రధాన ఆందోళనను అర్థం చేసుకోకపోతే ఇబ్బందులు తప్పవని స్పష్టీకరణ
- దశాబ్దాలుగా పొరుగు దేశం నుంచి ఉగ్రవాదాన్ని ఎదుర్కొంటున్నామని వెల్లడి
- భారత్-అమెరికా బంధానికి వాణిజ్య విభేదాలతో పాటు ఉగ్రవాదం కూడా సవాల్ అని వ్యాఖ్య



భారత్‌అమెరికా సంబంధాల నేపథ్యంలో కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాదంపై భారత్ ఆందోళనలను భాగస్వామ్య దేశాలు గుర్తించకపోతే, అది ద్వైపాక్షిక సంబంధాలపై ప్రతికూల ప్రభావం చూపుతుందని ఆయన స్పష్టం చేశారు. ఉగ్రవాదం విషయంలో భారత్ ఒక 'రెడ్ లైన్' గీసుకుందని, ఈ విషయంలో ఎటువంటి రాజీ ఉండబోదని తరువాయి 2లో

ఏడాదిలో పేదలకు రూ.కోటి విలువైన ఫ్లాట్

రెడ్‌హిల్స్: పేదలు తమ జీవితకాలంలో సొంత ఇల్లు చూస్తామో లేదో అని ఆవేదన చెందుతుంటారని, వారి కలను సాకారం చేయడమే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజాప్రభుత్వం ముందున్న లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్ నాంపల్లి నియోజకవర్గం రెడ్‌హిల్స్‌లో సుమారు ఐదు ఎకరాల్లో 480 ఫ్లాట్లతో నిర్మించనున్న 'ఇందిరమ్మ టవర్స్' నిర్మాణానికి మంత్రి అజారుద్దీన్‌తో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 'ఏడాదిలోపే ఇందిరమ్మ టవర్స్ నిర్మాణం పూర్తి చేసి పేదలకు రూ.80 లక్షల నుంచి రూ.కోటి విలువ చేసే ఫ్లాట్ తాళాలు అందిస్తాం. క్యూర్ ప్రాంతంలో ప్రభుత్వానికి సంబంధించిన వివిధ శాఖల భూములను గుర్తించి, వాటిని గృహ నిర్మాణశాఖకు బదలాయించి పేదల కోసం జీ+10 అంతస్తుల అపార్ట్‌మెంట్‌లు (టవర్లు) నిర్మించాలని సంకల్పించాం. రిజిస్ట్రేషన్ ఛార్జీలు లేకుండానే నేరుగా లబ్ధిదారుల పేరిట రిజిస్ట్రేషన్ చేసి ఇస్తాం. ఆ ఇంటిపై పిల్లల చదువులు, పెళ్లిళ్లు, కుటుంబ అవసరాల కోసం రూ.1020 లక్షల రుణం పొందే వెసులుబాటు కల్పిస్తున్నాం. ఇక్కడ మొదటి విడతలో 480 మందికి డ్రా తీసి ఇళ్లు కేటాయించాం. త్వరలోనే 2, 3, 4వ విడతల్లో మిగిలిన వారికి ఇళ్లు మంజూరు చేస్తాం' అని చెప్పారు. అనంతరం మంత్రి పొంగులేటి లక్కీడ్రాలో విజేతలైన లబ్ధిదారులకు ఫ్లాట్ నంబర్లు కేటాయిస్తూ.. వారి పేర్లను ప్రకటించారు. కార్యక్రమంలో ఎంపీ అనిల్‌కుమార్‌యాదవ్, ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్, కలెక్టర్ డా.ప్రియాంక, గృహ నిర్మాణ కార్పొరేషన్ ఎండీ వీపీ గౌతమ్ పాల్గొన్నారు.

అడవులలో నీటితో కళకళలాడుతున్న కుంటలు

ప్రజాస్ఫూర్తి జన్నారం : జన్నారం డివిజన్ పరిధిలో ఉన్న అడవులలో ఏర్పాటుచేసిన (పేర్కొలేషన్ ట్యాంకులు) నీటి కుంటలు వర్షాల వలన పూర్తిగా నీటితో నిండి పోయి కలకలలాడుతు జలకలను సంతరించుకున్నాయని స్థానిక ఎఫ్ డి ఓ రామ్మోహన్ తెలిపారు. సోమవారం ఎఫ్ డి ఓ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అడవులలో ఏర్పాటుచేసిన (పేర్కొలేషన్ ట్యాంకులు) నీటి కుంటలు వర్షాల కారణంగా నీటితో నిండిపోయి వన్యప్రాణులు నీటిని తాగే దృశ్యాలు చూడడానికి కన్నుల పండుగగా, ఉందని ఆయన అన్నారు. కవ్వాల్ అభయారణ్యం జన్నారం డివిజన్ పరిధి లోని అటవీ ప్రాంతంలో వన్యప్రాణుల తాగునీటి సౌలభ్యం కొరకు వేసవిలో వన్యప్రాణుల నీటి కొలత కోసం ఈ నీటి కుంటలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. జన్నారం డివిజన్ పరిధిలో 187 (పెర్కోలేషన్ ట్యాంకులు) నీటి కుంటలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ నీటి కుంటలను బైసన్ కుంట, మైసమ్మ కుంట, గనిశెట్టి కుంట, వాచ్ టవర్ కుంట, వేపల బయలుకుంట, అనునవి కొన్ని ముఖ్యమైన కుంటలుగా తెలిపారు. ఈ నీటి కుంటలలో చిరుతపులి, అడవి పంది, సాంబార్, నీలుగాయి, అడవి దున్న, ఎలుగుబంటి, మొదలగు వన్యప్రాణులే కాకుండా అడవులలో జీవించే వివిధ రకాల పక్షులు కూడా ఉపయోగించుకుంటూ వాటి దాహాన్ని తీర్చుకుంటున్నాయని, వాటి ఆవాస కేంద్రాల నిర్వహణలో, భూగర్భ జలాలు పెంపొందించడంలో కూడా ఈ నీటి కుంటలు కీలకపాత్ర పోషిస్తున్నాయని, ఆయన తెలిపారు. వన్యప్రాణుల నీటి కొరతను దృష్టిలో ఉంచుకొని 2025 26వ సంవత్సరంలో కొన్ని ముఖ్య ప్రదేశాలను గుర్తించి కొత్తగా 7 (పెరుకోలేషన్ ట్యాంకులు) నీటి కుంటలను నిర్మించామని తెలిపారు.



రైతు బజార్లలో రూ. 35కే కిలో ఉల్లి

సామాన్యులకు ఊరటనిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బహిరంగ మార్కెట్‌లో పెరుగుతున్న ఉల్లి ధరల నుంచి ప్రజలకు ఉపశమనం కల్పించేందుకు రైతు బజార్లలో కిలో ఉల్లిపాయలను రూ. 35కే సబ్సిడీ ధరతో విక్రయించనున్నారు. తొలిదశలో భాగంగా రేపటి (సెప్టెంబర్ 30) నుంచి విజయవాడలోని అన్ని రైతు బజార్లలో ఈ విక్రయాలు ప్రారంభం కానున్నాయి. ఈ విక్రయాల కోసం ఆధార్ లేదా రేషన్ కార్డును ప్రామాణికంగా తీసుకోనున్నారు. దీని ద్వారా ప్రతి కుటుంబానికి నెలకు 2 కిలోల వరకు సబ్సిడీ ఉల్లిపాయలు అందజేస్తారు. సామాన్యులపై పెరుగుతున్న ఉల్లి ధరల భారాన్ని తగ్గించాలనే లక్ష్యంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. విజయవాడలో లభించే స్పందన, డిమాండ్‌ను బట్టి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని రైతు బజార్లకు ఈ పథకాన్ని విస్తరించాలని ప్రభుత్వం భావిస్తోంది. మార్కెట్‌లో ఉల్లి ధరలు అదుపులోకి వచ్చే వరకు ఈ సబ్సిడీ విక్రయాలను కొనసాగించాలని అధికారులు యోచిస్తున్నారు.

రైల్వే అలర్ట్: ప్రయాణానికి ఈ ఐడీలు ఉండాల్సిందే!

రైల్వే ప్రయాణికులకు ముఖ్య గమనిక. అక్రమ, అనధికార ప్రయాణాలకు అడ్డుకట్ట వేసేందుకు సెంట్రల్ రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. అక్టోబర్ 1 నుంచి 31వ తేదీ వరకు నెల రోజుల పాటు ప్రత్యేక టికెట్ తనిఖీ డ్రైవ్ నిర్వహించనున్నట్లు ప్రకటించింది. ఈ తనిఖీలు రైల్వే స్టేషన్లతో పాటు లోకల్ రైళ్లలోనూ విస్తృతంగా కొనసాగనున్నాయి. ఈ ప్రత్యేక తనిఖీల్లో భాగంగా రాయితీ టికెట్లు, నిర్దేశిత రిజర్వేషన్ కోటాలు, రైల్వే పాస్‌లు (ఈపాస్, పీటీవో), గ్రూప్ బుకింగ్‌లు, అన్‌రిజర్వ్‌డ్ టికెట్లపై అధికారులు ప్రధానంగా దృష్టి సారించనున్నారు. తనిఖీ సిబ్బంది 'టీటీఈ యాప్' ద్వారా కూడా టికెట్ల ప్రామాణికతను క్షుణ్ణంగా పరిశీలిస్తారు. రాయితీ లేదా ప్రత్యేక కోటాల కింద ప్రయాణించే వారు తప్పనిసరిగా ఒరిజినల్ గుర్తింపు కార్డును తమ వెంట ఉంచుకోవాలని రైల్వే స్పష్టం చేసింది. గుర్తింపు కార్డుల జిరాక్స్ కాపీలు లేదా మొబైల్ ఫోన్‌లోని ఫోటోలను ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని తేల్చిచెప్పింది. ప్రయాణికులు తమ వెంట ఆధార్ కార్డ్, పాస్‌పోర్ట్, పాన్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, ఓటర్ ఐడీ లేదా ప్రభుత్వం జారీ చేసిన ఇతర గుర్తింపు కార్డులను చూపించవచ్చు. గ్రూప్ రిజర్వేషన్ చేసుకున్న సందర్భంలో, టికెట్‌పై పేరు ఉన్న ప్రయాణికులలో కనీసం ఒక్కరైనా ఒరిజినల్ ఐడీ కార్డును చూపించాల్సి ఉంటుంది. లేనిపక్షంలో, గ్రూప్‌లోని ప్రయాణికులందరినీ టికెట్ లేని వారిగానే పరిగణిస్తారు. తనిఖీల సమయంలో సరైన పత్రాలు చూపించలేకపోయినా, టికెట్ అర్హతను నిరూపించుకోలేకపోయినా రైల్వే నిబంధనల మేరకు కఠిన చర్యలు తీసుకుంటారు. టికెట్ లేకుండా ప్రయాణించినందుకు విధించే కనీస జరిమానాను ఇటీవల రూ. 250 నుంచి రూ. 500కి పెంచినట్లు రైల్వే గుర్తు చేసింది. ప్రయాణికులు నిబంధనలు పాటించి, తనిఖీ సిబ్బందికి సహకరించి తమ ప్రయాణాన్ని సులభతరం చేసుకోవాలని సెంట్రల్ రైల్వే విజ్ఞప్తి చేసింది.

స్పామ్ కాల్స్‌కు చెక్.. రంగంలోకి 'ట్రాయ్'!

అనవసర స్పామ్ కాల్స్‌తో విసిగిపోతున్న మొబైల్ వినియోగదారులకు ఊరటనిచ్చేలా టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై వినియోగదారుల నుంచి ఫిర్యాదులు అందకపోయినా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సాంకేతికత సాయంతో స్పామ్ కాల్స్‌కు అడ్డుకట్ట వేయాలని టెలికాం సంస్థలను ఆదేశించింది. ఈ మేరకు 'టెలికాం కమర్షియల్ కమ్యూనికేషన్స్ కస్టమర్ ప్రిఫరెన్స్ రెగ్యులేషన్స్'లో నూతన నిబంధనలను పొందుపరిచింది. ఈ కొత్త నిబంధనల ప్రకారం, టెలికాం కంపెనీలు తమ ఏఐ లేదా మెషీన్ లెర్నింగ్ వ్యవస్థల ద్వారా ఏదైనా కాల్‌ను స్పామ్‌గా గుర్తిస్తే, ఆ సమాచారాన్ని రెండు గంటల్లోపు సంబంధిత ఆపరేటర్‌కు నివేదించాలి. సదరు ఆపరేటర్ ఒక పనిదినం వ్యవధిలో ఆ నంబర్‌కు సంబంధించిన కేవైసీ వివరాలను సేకరించి, ఇతర టెలికాం సంస్థలతో పంచుకోవాల్సి ఉంటుంది. గడిచిన 10 రోజుల్లో ఒకే వ్యక్తి లేదా సంస్థకు చెందిన ఐదు కంటే ఎక్కువ నంబర్లు స్పామ్‌గా నమోదైతే, అన్ని టెలికాం సంస్థలు సమన్వయంతో కఠిన చర్యలు చేపడతాయి. స్పామర్లపై కఠిన చర్యలను కూడా ట్రాయ్ ప్రతిపాదించింది. ఏఐ విశ్లేషణలో మొదటిసారి స్పామర్‌గా నిర్ధారణ అయితే, సదరు వ్యక్తి పేరిట ఉన్న అన్ని కనెక్షన్లపై 15 రోజుల పాటు అవుట్‌గోయింగ్ సేవలను నిలిపివేస్తారు. నిబంధనలను అతిక్రమిస్తూ మళ్లీ అదే తప్పు చేస్తే, ఆ నంబర్లను ఏడాది పాటు బ్లాక్‌లిస్ట్‌లో ఉంచుతారు. అటువంటి వారికి ఏ టెలికాం సంస్థ కూడా కొత్త కనెక్షన్‌లను జారీ చేయదు. వినియోగదారుల సౌలభ్యం కోసం మరికొన్ని మార్పులను కూడా ట్రాయ్ సూచించింది. ఇకపై కేవలం ప్రమోషనల్ కాల్స్‌ను మాత్రమే నిలిపివేయాలనుకునే వారు, తమ మొబైల్ నుంచి 'BLOCK PROMO' అని టైప్ చేసి 1909 నంబర్‌కు ఎస్ఎంఎస్ పంపితే సరిపోతుంది. ఇప్పటికే 'FULLY BLOCK' సేవను పొందుతున్న వినియోగదారులను 15 రోజుల్లోగా నూతన కేటగిరీకి మారుస్తామని ట్రాయ్ వెల్లడించింది. కాగా, ప్రభుత్వం, బ్యాంకులు, అధీకృత సంస్థల నంబర్లను ట్రూకాలర్ వంటి యాప్‌లు స్పామ్‌గా ట్యాగ్ చేయడాన్ని ట్రాయ్ నిషేధించింది.

సైబర్ మోసాల్లో కొత్త కోణం.. ఉన్నత విద్యావంతులే టార్గెట్!

సైబర్ ఆర్థిక మోసాల బారిన కేవలం నిరక్షరాస్యులు, అవగాహన లేని వారు మాత్రమే పడతారనే అపోహను ఐఐటీ మద్రాస్ తాజా అధ్యయనం పటాపంచలు చేసింది. ఉన్నత విద్యావంతులు, డిజిటల్ పరిజ్ఞానం కలిగిన ఉద్యోగులు సైతం పెద్ద సంఖ్యలో ఈ మోసాలకు గురవుతున్నారని ఈ పరిశోధన స్పష్టం చేసింది. కేవలం డిజిటల్ అక్షరాస్యత కలిగి ఉండటం ఒక్కటే సైబర్ నేరాల నుంచి పూర్తి రక్షణ కల్పించలేదని ఈ నివేదిక తేల్చి చెప్పింది. ఐఐటీ మద్రాస్‌కు చెందిన విశ్రాంత ఐపీఎస్ అధికారి, ప్రొఫెసర్ పి. కందస్వామి, ప్రొఫెసర్ నందన్ సుదర్శనం నేతృత్వంలో ఈ అధ్యయనం సాగింది. ఇందుకోసం చెన్నై, బెంగళూరు, హైదరాబాద్, ఢిల్లీ, ముంబై వంటి నగరాల్లోని బాధితులపై సర్వే నిర్వహించారు. బాధితుల్లో ఐటీ నిపుణులు, బ్యాంకు ఉద్యోగులు, వైద్యులు, ఆర్థిక రంగ నిపుణులు, ప్రభుత్వ అధికారులతో పాటు సైబర్ సెక్యూరిటీ ధ్రువీకరణ పత్రాలు కలిగిన వారు సైతం ఉండటం గమనార్హం. సైబర్ నేరగాళ్లు బాధితులను ఎంచుకోవడంలో ప్రత్యేక వ్యూహాలను అనుసరిస్తున్నారని ఈ నివేదిక వెల్లడించింది. ముఖ్యంగా కుటుంబంలో అనారోగ్య సమస్యలు, ఉద్యోగ వేట, పదవీ విరమణ, పని ఒత్తిడి వంటి కారణాలతో మానసిక ఆందోళనకు గురవుతున్న వారిని వీరు లక్ష్యంగా చేసుకుంటున్నారు. భయం, ఆత్మన్యూనత వంటి భావోద్వేగాలను ఆసరాగా చేసుకుని, వారిని మానసికంగా లొంగదీసుకుని మోసాలకు పాల్పడుతున్నారు. ఈ మోసాల కారణంగా బాధితులు కేవలం ఆర్థికంగానే కాక, తీవ్ర మానసిక క్షోభకు గురవుతున్నారు. అవమాన భారంతో కుంగిపోవడం, నిద్రలేమి, డిప్రెషన్, కుటుంబ సభ్యుల నమ్మకాన్ని కోల్పోవడం వంటి పరిణామాలు వారిని వేధిస్తున్నాయి. కొన్ని బ్యాంకులు, సైబర్ క్రైమ్ విభాగాలు సత్వరమే స్పందిస్తున్నప్పటికీ, మరికొన్ని విభాగాలు సాంకేతిక సామర్థ్యం లోపం కారణంగా వెనుకబడుతున్నాయని ఈ అధ్యయనం గుర్తించింది. ఈ నేపథ్యంలో, నివారణ వ్యూహాలను రూపొందించేటప్పుడు ఈ క్షేత్రస్థాయి వాస్తవాలను పరిగణనలోకి తీసుకోవాలని పరిశోధకులు సూచిస్తున్నారు.

యుద్ధ సన్నద్ధత: క్షిపణుల నిల్వపై భారత్ నజర్

యుద్ధ సమయంలో ఆయుధాల కొరత ఏర్పడితే ఎంత అధునాతన క్షిపణులు ఉన్నా ప్రయోజనం ఉండదు. అందుకే భారత్ క్షిపణుల తయారీలో కీలక మార్పు చేస్తోంది. ఇప్పటివరకు ప్రభుత్వ రంగ సంస్థల ఆధిపత్యంలో ఉన్న ఈ రంగంలోకి ప్రైవేట్ కంపెనీలను కూడా తీసుకొస్తోంది. ప్రతి క్షిపణి వ్యవస్థకు కనీసం ఇద్దరు ఉత్పత్తి భాగస్వాములు ఉండేలా రక్షణ మంత్రిత్వ శాఖ ప్రణాళిక వేస్తోంది. దీంతో యుద్ధ సమయంలో ఒకే సంస్థపై ఆధారపడే పరిస్థితి తగ్గనుంది.

ప్రైవేట్ కంపెనీలకు టెక్నాలజీ

ఆగస్టులో రక్షణ మంత్రిత్వ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. సంప్రదాయ క్షిపణి వ్యవస్థలకు సంబంధించిన డీఆర్‌డీఓ టెక్నాలజీలను అర్హత ఉన్న భారతీయ రక్షణ కంపెనీలకు బదిలీ చేసేందుకు అనుమతించింది. ప్రైవేట్ సంస్థలు టెక్నాలజీ బదిలీ కోసం పోటీ పడొచ్చు. అలాగే డెవలప్‌మెంట్‌కమ్‌ప్రొడక్షన్ పార్ట్‌నర్స్' (డీపీపీ)గా గుర్తింపు పొందితే క్షిపణుల తయారీలో ప్రధాన వ్యవస్థల సమీకరణ బాధ్యతలు చేపట్టొచ్చు.

పోటీతో ధరలు, డెలివరీపై ప్రభావం

ఇప్పటివరకు డీఆర్‌డీఓ రూపొందించిన క్షిపణులను ప్రధానంగా ఎంపిక చేసిన ప్రభుత్వ రంగ సంస్థలే ఉత్పత్తి చేసేవి. ఇందులో భారత్ డైనమిక్స్ లిమిటెడ్ (బీడీఎల్) కీలకంగా ఉంది. ఇప్పుడు ప్రైవేట్ సంస్థలకు కూడా అవకాశం ఇవ్వడంతో పోటీ పెరగనుంది. దీని వల్ల ధరల నిర్ణయం, సరఫరా సమయం, ఉత్పత్తి సామర్థ్యంలో మెరుగుదల రావొచ్చని నివేదిక పేర్కొంది.

యుద్ధ సమయంలో ఉత్పత్తే కీలకం

దీర్ఘకాలిక యుద్ధంలో క్షిపణులను వేగంగా తయారు చేసి సరఫరా చేయగల సామర్థ్యం కీలకమని నివేదిక తెలిపింది. ప్రతి వ్యవస్థకు ఇద్దరు ఉత్పత్తి భాగస్వాములను ఏర్పాటు చేయడం ద్వారా ఒక సంస్థలో సమస్య వచ్చినా మరో సంస్థ నుంచి తయారీ కొనసాగించే అవకాశం ఉంటుంది. అయితే ప్రైవేట్ రంగం రావడం ప్రభుత్వ రంగాన్ని పక్కన పెట్టడం కాదని నివేదిక స్పష్టం చేసింది. బీడీఎల్‌కు క్షిపణుల తయారీలో అనుభవం, మౌలిక వసతులు, నైపుణ్యం, సరఫరాదారుల నెట్‌వర్క్ ఉన్నాయని పేర్కొంది.

ఇక పోటీ తప్పనిసరి

డీఆర్‌డీవో అభివృద్ధి చేసిన క్షిపణులను తయారు చేసే హక్కు ఇకపై ప్రభుత్వ రంగ సంస్థలకు ఆటోమేటిక్‌గా దక్కదు. దీంతో గతంలో ఉన్న కేటాయింపు విధానానికి బదులుగా పోటీకి అవకాశం ఏర్పడింది. సంక్లిష్టమైన ఆయుధ వ్యవస్థల్లో ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు వేర్వేరు భాగాల్లో ప్రత్యేకత సాధించే కొత్త భాగస్వామ్యాలు కూడా ఏర్పడొచ్చని నివేదిక తెలిపింది.

ప్రైవేట్ పరం కానున్న తిరుపతి విమానాశ్రయం

దేశంలోని 11 విమానాశ్రయాలను ప్రైవేటు సంస్థలకు అప్పగించే ప్రక్రియను కేంద్ర ప్రభుత్వం వేగవంతం చేసింది. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతి విమానాశ్రయాన్ని తమిళనాడులోని తిరుచ్చి అంతర్జాతీయ విమానాశ్రయంతో కలిపి (బండ్లింగ్) ప్రైవేటు సంస్థలకు అప్పగించేందుకు ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంటరెస్ట్ (EoI) జారీ చేసింది. పబ్లిక్‌ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) పద్ధతిలో ఈ విమానాశ్రయాల నిర్వహణ, అభివృద్ధి, ఆధునికీకరణ బాధ్యతలను ప్రైవేటు సంస్థలు చూసుకుంటాయి. ఈసారి కేంద్రం తొలిసారిగా బండ్లింగ్ విధానాన్ని అనుసరిస్తోంది. వాణిజ్యపరంగా లాభదాయకతను పెంచేందుకు, తక్కువ రద్దీ ఉన్న విమానాశ్రయాన్ని, రద్దీగా ఉండే విమానాశ్రయంతో జత చేస్తున్నారు. ఈ 11 విమానాశ్రయాల అభివృద్ధికి ప్రైవేటు సంస్థల నుంచి సుమారు రూ. 8,622 కోట్ల పెట్టుబడులు వస్తాయని అంచనా వేస్తున్నారు. విమానాశ్రయాల్లో మౌలిక వసతులను మెరుగుపరచడం, నాన్‌ఏరోనాటికల్ ఆదాయాన్ని (రిటైల్, కార్గో) పెంచడం దీని ముఖ్య ఉద్దేశం. తిరుమల యాత్రికులు, పర్యాటకుల రాకపోకలతో తిరుపతి విమానాశ్రయంలో ప్రయాణికుల రద్దీ గణనీయంగా పెరిగింది. ప్రస్తుతం ఇక్కడి నుంచి హైదరాబాద్, బెంగళూరు, ఢిల్లీ, ముంబై వంటి నగరాలకు రోజువారీ విమాన సర్వీసులు నడుస్తున్నాయి. భవిష్యత్తులో ప్రయాణికుల సంఖ్య పెరిగాక రాజమండ్రి, కడప విమానాశ్రయాలను కూడా ఇదే తరహాలో ప్రైవేటీకరించే అవకాశాలను పరిశీలిస్తున్నారు. లీజు ఒప్పందంలో భాగంగా, ప్రైవేటు సంస్థలు మొదటి మూడేళ్లపాటు ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ సిబ్బందిలో 60 శాతం మందిని కొనసాగించాల్సి ఉంటుంది. విమానాశ్రయాల యాజమాన్యం AAI వద్దే ఉండగా, నిర్వహణ బాధ్యతలు మాత్రమే ప్రైవేటు సంస్థలకు బదిలీ అవుతాయి.

ఉగ్రవాదంపై రాజీపడం: అమెరికాకు జైశంకర్ స్పష్టీకరణ

భారత్‌అమెరికా సంబంధాల నేపథ్యంలో కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాదంపై భారత్ ఆందోళనలను భాగస్వామ్య దేశాలు గుర్తించకపోతే, అది ద్వైపాక్షిక సంబంధాలపై ప్రతికూల ప్రభావం చూపుతుందని ఆయన స్పష్టం చేశారు. ఉగ్రవాదం విషయంలో భారత్ ఒక 'రెడ్ లైన్' గీసుకుందని, ఈ విషయంలో ఎటువంటి రాజీ ఉండబోదని ఆయన పరోక్షంగా హెచ్చరించారు. ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధి సభ ఉన్నత స్థాయి సమావేశాల అనంతరం న్యూయార్క్‌లో 'ఏషియా సొసైటీ' నిర్వహించిన కార్యక్రమంలో జైశంకర్ ప్రసంగించారు. దశాబ్దాలుగా ఒక పొరుగు దేశం ఉగ్రవాదాన్ని ప్రభుత్వ విధానంగా మార్చుకుని భారత్‌ను లక్ష్యంగా చేసుకుంటోందని, పాకిస్థాన్ పేరును నేరుగా ప్రస్తావించకుండానే ఆయన దుయ్యబట్టారు. "అత్యంత కీలకమైన ఉగ్రవాద సమస్యపై మా భాగస్వామ్య దేశాల నుంచి సరైన అవగాహన, సానుభూతి లభించకపోతే, అది కచ్చితంగా ఇబ్బందులకు దారితీస్తుంది. మా ప్రాథమిక ఆందోళనలను విస్మరిస్తే, సంబంధాలపై ఆ ప్రభావం స్పష్టంగా కనిపిస్తుంది" అని ఆయన పేర్కొన్నారు. భారత్‌అమెరికా సంబంధాలను ప్రభావితం చేసే అంశాల్లో వాణిజ్య, టారిఫ్ వివాదాలతో పాటు ఉగ్రవాదం కూడా ప్రధానమైనదని జైశంకర్ వివరించారు. ప్రస్తుత అమెరికా ప్రభుత్వం పాకిస్థాన్ పట్ల సానుకూల ధోరణితో వ్యవహరిస్తున్న తరుణంలో జైశంకర్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. భారత్‌అమెరికా బంధం భవిష్యత్తులో మరింత బలోపేతం అవుతుందని ఆశిస్తున్నప్పటికీ, పరిష్కరించాల్సిన సమస్యల విషయంలో వాస్తవిక దృక్పథంతో ఉండాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కిచెప్పారు.

భూ రీ-సర్వేతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

*** అదనపు కలెక్టర్ అశోక్ కుమార్**

భూపాలపల్లి, (ప్రజా స్ఫూర్తి) : ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చేపడుతున్న భూ రీసర్వే ద్వారా రైతుల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించేలా చర్యలు తీసుకుంటున్నామని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు.మంగళవారం రేగొండ మండలం లింగాల గ్రామంలో కొనసాగుతున్న భూ రీసర్వే ప్రక్రియను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రీ సర్వే పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. సర్వే ప్రక్రియను పారదర్శకంగా, ఖచ్చితత్వంతో, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని రెవెన్యూ, సర్వే అధికారులను ఆదేశించారు. భూ సరిహద్దుల నిర్ధారణలో రైతుల భాగస్వామ్యం ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.గ్రామంలో భూ సరిహద్దుల నిర్ణయంపై రైతులతో నేరుగా మాట్లాడిన అదనపు కలెక్టర్ వారి సందేహాలను తెలుసుకుని నివృత్తి చేశారు. రీసర్వే ద్వారా తమ భూముల సరిహద్దులు, వివరాల నమోదును రైతులు పరిశీలించుకోవాలని సూచించారు. భవిష్యత్తులో భూ వివాదాలకు తావులేకుండా రీసర్వే ప్రక్రియను సమగ్రంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.రైతులందరూ రీ సర్వేసిబ్బందికి సహకరించి,తమ భూములకు సంబంధించిన సరిహద్దులు, వివరాలను



క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని ఆయన కోరారు. ఏవైనా సందేహాలు లేదా అభ్యంతరాలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ కుసుమ కుమారి, తహసీల్దార్ శ్వేత, సర్వే డిప్యూటీ ఇన్స్పెక్టర్, మండల సర్వేయర్, రెవెన్యూ, సర్వే సిబ్బంది, స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనం నడిపితే జైలు శిక్ష



మేడ్చల్,(ప్రజాస్ఫూర్తి): మద్యం సేవించి వాహనం నడిపిన ఇద్దరికి మేడ్చల్ కోర్టు జైలు శిక్ష విధించింది. మేడ్చల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు సంబంధించిన 7 కేసులు మంగళవారం పరిష్కారం కాగా, మూడు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో ఇద్దరికి వరుసగా 4 రోజులు, 3 రోజుల జైలు శిక్ష పడింది. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన నాలుగు కేసుల్లో మొత్తం రూ.4,000 జరిమానా విధించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

మెడిసిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో గుండె ఆరోగ్యంపై వాకథాన్



మేడ్చల్,(ప్రజాస్ఫూర్తి): ప్రపంచ గుండె దినోత్సవాన్ని పురస్కరించుకుని మెడిసిటీ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో మంగళవారం మేడ్చల్ పట్టణంలో వాకథాన్ నిర్వహించారు. మెడిసిటీ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి ఐనిష్ మర్చంట్ జెండా ఊపి వాకథాన్‌ను ప్రారంభించారు.హాస్పిటల్ నుంచి ప్రారంభమైన వాకథాన్ పట్టణంలోని ప్రధాన రహదారుల మీదుగా వివేకానంద విగ్రహం వరకు సాగింది. కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బందితో పాటు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఐనిష్ మర్చంట్ మాట్లాడుతూ గుండె ఆరోగ్యానికి నిత్య వ్యాయామం, ఆరోగ్యకరమైన ఆహారం ఎంతో అవసరమన్నారు. మానసిక ఒత్తిడికి దూరంగా ఉండాలని, గుండెకు సంబంధించిన లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఆహారంలో ఉప్పు తగ్గించడం, మద్యానికి దూరంగా ఉండటం, తగినంత నిద్ర పోవడం ద్వారా గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని వైద్యులు తెలిపారు.

వయోవృద్ధులకు ఉచిత వైద్య శిబిరం

జిల్లా సంక్షేమాధికారి జి. మల్లేశ్వరి



భూపాలపల్లి, (ప్రజా స్ఫూర్తి):అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా అక్టోబరు 1ను పురస్కరించుకుని నిర్వహిస్తున్న వయోవృద్ధుల వారోత్సవాల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని ప్రణామ్ డే కేర్ సెంటర్‌లో వయోవృద్ధులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు జిల్లా సంక్షేమాధికారి, స్త్రీ, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జరిగిన శిబిరాన్ని జిల్లా సంక్షేమాధికారి జి. మల్లేశ్వరి ప్రారంభించారు.డీఎంహెచ్‌వో డాక్టర్ మధుసూదన్ నేతృత్వంలో వయోవృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన సలహాలు అందించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరిగిన శిబిరంలో సుమారు 70 మంది వయోవృద్ధులు వైద్య పరీక్షలు చేయించుకున్నారు.వయోవృద్ధుల ఆరోగ్యం, సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధతో పాటు వారిపట్ల సామాజిక బాధ్యతను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జి. మల్లేశ్వరి తెలిపారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది అర్జున్, ప్రణామ్ డే కేర్ సెంటర్ సూపరింటెండెంట్ కె. సంజీవరావు, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రోహిణీలత, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్వాడిలో ఆటపాటలతో పాటు 9వ పోషణ్ మాసం



గరిడేపల్లి,ప్రజాస్ఫూర్తి:గరిడేపల్లి మండలంలో పోషణ మాసంలో భాగంగా తాళ్ల మల్కాపురం గ్రామ పంచయితి అంగన్వాడి కేంద్రంతో పోషణ మాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పోషకాహారం లభించటానికి సంబంధించి సలహాలు సూచనలు చేశారు. స్థానికంగా మనం స్వంతంగా చేసుకునే స్వయంపాక వంటం వలన పౌష్టికాహారం లభిస్తుందని ధాన్యాలు, ఆకుకూరలు, పిండివంటలు, తదితర వంటకాలు, తక్కువ ఖర్చుతో చేసుకొని ఎక్కువ విషకాహారం పొందవచ్చునని తేలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్రీ స్కూల్ విద్యను కూడా నేర్పుతున్నామని, అర్హులైన లబ్ధిదారులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని అంగన్వాడి టీచర్లు లబ్ధిదారులను కోరారు. ఈ కారనిక్రమంలో సర్పంచ్ కుర్రిమహేష్, ఉపసర్పంచ్ రైతులు హెడ్ మాస్టర్ సైదిరెడ్డి డాక్టార్ అశోక్ , ఎఎన్ఎం రేణుక, బిల్ కలెక్టర్, పులమర్తి అంగనవాడీటీచర్లు, ఇ. పద్మమ్మ, వై. నాగలక్ష్మీ,డి.ఝాన్సీ, బి.పదతి, ఆయలు, ఆర్. గుర్వమణ, లక్ష్మీన గర్భిణీలు బాలింతల, తల్లులు పాల్గోన్నారు.

అర్హత కలిగిన గ్రాడ్యుయేట్లు తప్పనిసరిగా తమ ఓటును నమోదు చేసుకోవాలి

*** బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్**



కుత్బుల్లాపూర్, ప్రజాస్ఫూర్తి :రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హత కలిగిన గ్రాడ్యుయేట్లు తప్పనిసరిగా తమ ఓటును నమోదు చేసుకోవాలని బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ పిలుపునిచ్చారు.ఈ మేరకు మంగళవారం చింతల్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఎన్‌రోల్‌మెంట్ ఫారం-18ను స్వయంగా నింపి గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ మాట్లాడుతూ హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్ గ్రాడ్యుయేట్ నియోజకవర్గానికి సంబంధించిన రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవాలనుకునే అర్హత కలిగిన ప్రతి గ్రాడ్యుయేట్ నవంబర్ 06 లోపు తప్పనిసరిగా ఫారం18 ద్వారా తమ పేరును నమోదు చేసుకోవాలని సూచించారు.గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల జాబితా ప్రతి ఎన్నికకు ముందు కొత్తగా (డినోవో) రూపొందించబడుతుందన్నారు. గతంలో గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదై ఉన్నవారు సైతం ప్రస్తుత ఎన్నిక కోసం తాజాగా ఫారం18 సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. అలాగే, సాధారణ అసెంబ్లీ ఓటరు జాబితాలో పేరు ఉండటం మాత్రమే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కుకు సరిపోదని, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటు కోసం ప్రత్యేకంగా ఫారం18 ద్వారా నమోదు చేసుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.అర్హత కలిగిన గ్రాడ్యుయేట్లు తమ అసెంబ్లీ ఈపీఐసీ /ఓటరు వివరాలను ఫారం18లో నమోదు చేసుకోవచ్చని, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటు కోసం ప్రత్యేకంగా మరో ఈపీఐసీ నంబర్ అవసరం లేదని తెలిపారు.“నేను గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు నమోదు చేసుకున్నాను... మరి మీరు కూడా మీ ఓటును నమోదు చేసుకున్నారా?” అని ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ గ్రాడ్యుయేట్లకు పిలుపునిచ్చారు.

దీపావళి నాటికి మినీ స్టేడియం, ఆడిటోరియం సిద్ధం చేయాలి

*** కలెక్టర్ రాహుల్ శర్మ**



భూపాలపల్లి, (ప్రజా స్ఫూర్తి): భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో నిర్మాణంలో ఉన్న మినీ స్టేడియం, ఆడిటోరియం పనులను దీపావళి నాటికి అన్ని హంగులతో పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన నిర్మాణ పనులను పరిశీలించి పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.మినీ స్టేడియంలోని ఇండోర్ సదుపాయాలను పరిశీలించిన కలెక్టర్.. రెండు బ్యాడ్మింటన్ కోర్టులతో పాటు టేబుల్ టెన్నిస్, వాలీబాల్, టెన్నిస్ తదితర క్రీడలకు అవసరమైన సదుపాయాలను పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయాలని సూచించారు. క్రీడాకారులకు అవసరమైన డ్రెస్సింగ్, స్టోర్ రూమ్‌లను కూడా అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ వేగం పెంచాలని అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు.ఆడిటోరియం పనులను పరిశీలించిన ఆయన.. స్టేజి, లైటింగ్, వాల్ ప్యానెలింగ్, ఫ్యాన్లు, సౌండ్ సిస్టమ్ వైరింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. తాత్కాలిక సౌండ్ సిస్టమ్‌కు బదులుగా నాణ్యమైన శాశ్వత సౌండ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు.అనంతరం స్థానిక భూ సమస్యలపై వచ్చిన వినతులను కలెక్టర్ పరిశీలించారు. సంబంధిత రెవెన్యూ రికార్డులను సమగ్రంగా పరిశీలించి నిబంధనల మేరకు తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ ఉదయ్‌కుమార్, ఇంజినీరింగ్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు పారదర్శకమైన, సమర్థవంతమైన, జవాబుదారీతనంతో కూడిన సేవలు అందించాలి

*** వార్షిక తనిఖీల్లో పోలీస్‌స్టేషన్ పరిశీలనలో జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**



భూపాలపల్లి,(ప్రజా స్ఫూర్తి):వార్షిక తనిఖీల్లో భాగంగా మహాముత్తారం పోలీస్‌స్టేషన్, కాటారం సర్కిల్ కార్యాలయాలను జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ మంగళవారం తనిఖీ చేశారు. స్టేషన్ పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, ఆయుధాగారం, వివిధ విభాగాల పనితీరు, సిబ్బంది టర్న్‌అవుట్, క్రమశిక్షణ, యూనిఫాం నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. అధికారులు, సిబ్బందితో మాట్లాడి విధి నిర్వహణ, పనితీరు, సంక్షేమానికి సంబంధించిన అంశాలను తెలుసుకున్నారు.స్టేషన్‌లోని సీసీటీవీ కెమెరాల పనితీరును పరిశీలించి నేరాల నియంత్రణ, ప్రజల భద్రతకు వాటిని సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. ప్రజలకు పారదర్శకమైన, సమర్థవంతమైన, జవాబుదారీతనంతో కూడిన సేవలు అందించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ, విజిబుల్ పోలీసింగ్, నిఘా పెట్రోలింగ్, కమ్యూనిటీ పోలీసింగ్‌కు ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు.సీసీటీఎన్ఎస్ 2.0, ఈసాక్ష్య, డిజిటల్ ఫోరెన్సిక్స్, సైబర్ దర్యాప్తు, సోషల్ మీడియా మానిటరింగ్ వంటి ఆధునిక సాంకేతికతపై సిబ్బంది నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు. పెండింగ్ కేసులను సకాలంలో పరిష్కరించడంతో పాటు డ్రగ్స్, గంజాయి, సైబర్ నేరాలు, ట్రాఫిక్, రౌడీషీటర్లు, హిస్టరీషీటర్లపై నిరంతర నిఘా కొనసాగించాలన్నారు. మహిళలు, చిన్నారులు, వృద్ధుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. అనంతరం పోలీస్‌స్టేషన్, సర్కిల్ కార్యాలయ ఆవరణలో ఎస్పీ మొక్కలు నాటారు.కార్యక్రమంలో కాటారం డీఎస్పీ సూర్యనారాయణ, సీఐ నాగార్జునరావు, ముత్తారం ఎస్ఐ రమేష్, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి అధికారి ఆకస్మిక తనిఖీ



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి: మహబూబాబాద్ జిల్లా,చిన్నగూడూర్ మండలంలోని ఉగ్గంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, రాష్ట్ర ప్రజారోగ్య వైద్య సంచాలకులు డాక్టర్ రవీంద్ర నాయక్,మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.తనిఖీలో భాగంగా,సిబ్బంది హాజరు పట్టిక, ల్యాబొరేటరీ సేవలు, మందులనిల్వలు,వాటిపంపిణీవివరాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. గర్భిణీల నమోదు,ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల ప్రోత్సాహం,సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ నివారణ చర్యలపై సమీక్ష నిర్వహించారు.జిల్లాలో ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను సాధించి, రాష్ట్రంలో మహబూబాబాద్ జిల్లాను ముందంజలో నిలపాలని,జిల్లా వైద్యాధికారికి సూచించారు. ఈ కార్యక్రమంలో, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్,ఉగ్గంపల్లి వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్, మరిపెడ వైద్యాధికారి డాక్టర్ రవి,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్లె కదా తవ్వుకోండి మున్సిపాలిటీ నిర్లక్ష్యం



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట:రోడ్లె కదా తవ్వుకోండి అన్నట్లుగా ఉంది మున్సిపాలిటీ వారి విధానం. ఇప్పటికే మెయిన్ రోడ్డులో ఇష్టం వచ్చినట్లుగా తవ్వేసి కనీసం మట్టి కూడా పోయకుండా సెల్ ఫోన్ కంపెనీలు వదిలేస్తే మున్సిపాలిటీ వారు వారి మీద ఎటువంటి చర్యలు చేపట్టలేదు. పైగా మంగళవారం నాడు మెయిన్ రోడ్ లో కల్నల్ సంతోష్ బాబు విగ్రహం నుంచి జూనియర్ కాలేజీ వరకు రోడ్డును తవ్వుతున్నారు... గతంలో తవ్విన రోడ్డు ను రిపేరు చేసిన పాపాన పోలేదు. అయినప్పటికీ కూడా మళ్లీ కొత్తగా రోడ్డు తవ్వడానికి మున్సిపాలిటీ వారు అనుమతులు ఇవ్వడం విచిత్రంగా ఉంది. కోట్ల రూపాయలు వెచ్చించి మెయిన్ రోడ్ రోడ్డు నిర్మాణం చేస్తే , నిర్వహణ బాధ్యత చూసుకోవాల్సిన మున్సిపాలిటీ వారు ఇలా నిర్లక్ష్యంగా వదిలేయడం చాలా విచిత్రంగా ఉంది. కోర్టు చౌరస్తాలో, రాఘవ ప్లాజా సెంటర్, ఈశ్వర్ మహల్ వద్ద రోడ్డును తవ్వి వదిలేశారు. వెంకటేశ్వర స్వామి ఆలయం రోడ్ కూడ తవ్వి వదిలేశారు. తవ్విన రోడ్లను వెంటనే బాగు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు పంపిణీ



గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి:నేరేడుచర్ల వాసవి క్లబ్ , వనితా క్లబ్ వారు ఆధ్వర్యంలో పొనుగోడు గ్రామంలోని ప్రాథమిక పాఠశాల యందు మూడవ తరగతి నాలుగో తరగతి ఐదవ తరగతి విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులుక్లబ్బు వారి ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగినది ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి వాసవి క్లబ్ అధ్యక్షుడు నీలా రామ్మూర్తి వనితా క్లబ్ అధ్యక్షురాలు చారగుండ్ల మల్లికాంబ క్లబ్ సెక్రటరీ ఊర్మిళ వాసవి క్లబ్ మాజీ డిస్ట్రిక్ట్ చైర్మన్ కందిబండ శ్రీనివాస్ మాజీ వాసవి క్లబ్ ప్రెసిడెంట్ ఊటుకూరి నటరాజు మరియు క్లబ్ సభ్యులు వజ్రపువెంకటేశ్వర్లు వీరవెల్లి శ్రీనివాస్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

విద్యారంగ పరిరక్షణకు ఐక్య విద్యార్థి ఉద్యమం

మహాసభల్లో జిల్లా ప్రతినిధుల పిలుపు



ప్రజాస్ఫూర్తి , కొత్తగూడెం :ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఐక్య విద్యార్థి ఉద్యమాన్ని బలోపేతం చేయాలని ఏఐఎస్ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వరక అజిత్ పిలుపునిచ్చారు. హన్మకొండలో నిర్వహించిన రాష్ట్ర నిర్మాణ మహాసభల్లో జిల్లా ప్రతినిధి బృందం పాల్గొంది.ఈ సందర్భంగా అజిత్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతుల కొరత, ఉపాధ్యాయులు, లెక్చరర్ల ఖాళీలు, స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, సంక్షేమ హాస్టళ్ల సమస్యలపై మహాసభల్లో చర్చించినట్లు తెలిపారు. పేద, మధ్యతరగతి విద్యార్థులపై ఆర్థిక భారం పెరగకుండా ప్రభుత్వం నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, గురుకులాలు, హాస్టళ్లలో మౌలిక వసతులు మెరుగుపరచడంతో పాటు ఖాళీలను భర్తీ చేయాలని, పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా సహాయ కార్యదర్శులు గుండాల సుజన్, మాణిక్యాల వినయ్, శ్యామల, ఉమామహేష్, జిల్లా ఉపాధ్యక్షులు సంజయ్, నాయకులు జుంజునూరి రాజ్‌కమల్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల హక్కుల కోసం అక్టోబర్ 2న నిరసనలు

* ఐజేయూ పిలుపుతో దేశవ్యాప్తంగా 'డిమాండ్ల దినోత్సవం'
* భూపాలపల్లిలో గాంధీ విగ్రహం వద్ద నిరసన.. కలెక్టర్, ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు
* అన్ని మండలాల జర్నలిస్టులు తరలిరావాలి: టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్‌కుమార్



భూపాలపల్లి, (ప్రజా స్ఫూర్తి): జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం, వృత్తిపరమైన భద్రత కోసం ఐజేయూ పిలుపు మేరకు అక్టోబరు 2న గాంధీ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా 'డిమాండ్ల దినోత్సవం' నిర్వహించనున్నట్లు టీయూడబ్ల్యూజే తెలిపింది. ఇందులో భాగంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద నిరసన నిర్వహించి, అనంతరం కలెక్టర్, ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు అందజేయనున్నట్లు జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్‌కుమార్, ప్రధాన కార్యదర్శి సామంతుల శ్యామ్ తెలిపారు. ఇటీవల బెంగళూరులో జరిగిన ఐజేయూ జాతీయ కార్యవర్గ సమావేశంలో దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న వృత్తిపరమైన, చట్టపరమైన, సామాజిక సమస్యల పరిష్కారానికి 'డిమాండ్ల దినోత్సవం' నిర్వహించాలని నిర్ణయించినట్లు టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు కె.విరాహత్ అలీ, ప్రధాన కార్యదర్శి కె.రాంనారాయణ తెలిపారు. అన్ని జిల్లా కేంద్రాల్లో గాంధీ విగ్రహాల వద్ద నిరసనలు నిర్వహించి, కలెక్టర్లు, ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు ఇవ్వాలని పిలుపునిచ్చారు.

ప్రధాన డిమాండ్లు

నూతన మీడియా కమిషన్: మారుతున్న మీడియా రంగాన్ని సమగ్రంగా సమీక్షించేందుకు కొత్త మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలి. యాజమాన్య కేంద్రీకరణ, డిజిటల్, సోషల్ మీడియా, డిజిటల్ మానిటైజేషన్, జర్నలిజం నైతిక ప్రమాణాలను దాని పరిధిలోకి తేవాలి.జర్నలిస్టులకు ప్రత్యేక భద్రతా చట్టం: విధి నిర్వహణలో భౌతిక, చట్టపరమైన, డిజిటల్ వేధింపులను అరికట్టేందుకు జాతీయస్థాయిలో ప్రత్యేక చట్టం తీసుకురావాలి.చట్టబద్ధ హక్కుల పునరుద్ధరణ: జర్నలిస్టుల ఉద్యోగ భద్రత, పని పరిస్థితులు, వేతనాలు, ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక రక్షణలు కల్పించాలి.

* కొత్త వేజ్ బోర్డు: జర్నలిస్టులు, జర్నలిస్టేతర మీడియా సిబ్బంది వేతనాలను పెరుగుతున్న జీవన వ్యయాలకు అనుగుణంగా సవరించేందుకు కొత్త వేజ్ బోర్డు ఏర్పాటు చేయాలి.
* తెలంగాణలో ఇళ్ల స్థలాలు, ఇళ్లు: ఎన్నికల హామీ మేరకు అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు, ఇళ్లు మంజూరు చేయాలి.
* హెల్త్ కార్డులు: ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో జర్నలిస్టులకు హెల్త్ కార్డులు జారీ చేసి, నగదు రహిత వైద్యసేవలు అందించాలి.
* అక్టోబరు 2న జరిగే కార్యక్రమానికి జిల్లాలోని అన్ని మండలాల జర్నలిస్టులు, ప్రెస్‌క్లబ్‌లు, పాత్రికేయ సంఘాలు, పౌరసమాజ ప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని క్యాతం సతీష్‌కుమార్ కోరారు. కార్యక్రమం అనంతరం వివరాలను రాష్ట్ర కమిటీకి నివేదించనున్నట్లు తెలిపారు.

బీఆర్ఎస్, బీజేపీలకు ఓట్లు అడిగే నైతిక హక్కు లేదు

: ఎమ్మెల్యే కడియం



లింగాల ఘణపురం/జనగామ, ప్రజా స్ఫూర్తి : గత బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని దోచుకున్నారని, తెలంగాణ ఏర్పాటును బీజేపీ వ్యతిరేకించిందని ఆరోపిస్తూ ఆ రెండు పార్టీలకు ప్రజలను ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే,మాజీ ఉప ముఖ్య మంత్రి కడియం శ్రీహరి అన్నారు. మంగ ళవారం లింగాల ఘణపురం మండలం లోని వనపర్తి,కొత్తపల్లి గ్రామాల్లో ఆయ న పలు అభివృద్ధి పనులను ప్రారంభిం చి, మరికొన్ని పనులకు శంకుస్థాపనలు చేశారు. వనపర్తిలో రూ.10 లక్షలతో ని ర్మించిన సీ.సీ రోడ్డును ప్రారంభించడం తోపాటు మరో రూ.20 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.కొత్తపల్లి లో రూ.37.50 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను, రెండు గ్రామాల్లో నిర్మించిన ఇం దిరమ్మ ఇళ్లను లబ్ధిదారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కడి యం శ్రీహరి మాట్లాడుతూ గత 15 ఏళ్లలో నియోజకవర్గంలో జరిగిన అభి వృద్ధి, గత మూడేళ్లలో తాను చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలు గమనించా లని కోరారు. తన 35 ఏళ్ల రాజకీయ జీవితంలో అవినీతికి తావివ్వలేదని పే ర్కొన్నారు. 24 ఏళ్ల క్రితం తాను శంకు స్థాపన చేసిన దేవాదుల ప్రాజెక్టు ద్వారా ప్రస్తుతం నియోజకవర్గానికి సాగునీరు అందుతుండటం గర్వకారణమన్నారు. కార్యక్రమాల్లో సర్పంచులు వం చ శైలజ ఉపేందర్ రెడ్డి, గాదెపాక విష్ణు, డీసీసీ ఉపాధ్యక్షులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శివకుమార్, మండల పార్టీ అధ్యక్షులు,తహసీల్దార్,ఎంపీడీఓ తది తరులు పాల్గొన్నారు.

అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలి

*** పూడూరు సొసైటీ చైర్మన్ ఎన్. సుధాకర్ రెడ్డి**



మేడ్చల్,(ప్రజాస్ఫూర్తి): అర్హత కలిగిన రైతులందరికీ ప్రభుత్వం రుణమాఫీ అమలు చేయాలని పూడూరు రైతు వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ ఎన్. సుధాకర్ రెడ్డి కోరారు. మేడ్చల్ మండలం పూడూరు గ్రామంలోని రైతు వ్యవసాయ సహకార సంఘం 49వ సర్వసభ్య సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొసైటీ నుంచి రుణాలు పొందిన రైతులు సకాలంలో రుణాలు చెల్లించి సంఘం అభివృద్ధికి సహకరించాలని కోరారు.పాలకవర్గం బాధ్యతలు చేపట్టిన అనంతరం వన్‌టైమ్ సెటిల్‌మెంట్‌కు అవకాశం కల్పిస్తూ తీర్మానం చేయడంతో సుమారు రూ.2 కోట్ల రుణాలు వసూలైనట్లు తెలిపారు. ఎరువుల కొనుగోలుకు ప్రభుత్వం ప్రవేశ పెట్టిన యాప్‌తో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే దాన్ని తొలగించాలని కోరారు. రైతు వ్యవసాయ సహకార సంఘాలకు నామినేటెడ్ విధానానికి బదులుగా ప్రజాస్వామ్య పద్ధతిలో వెంటనే ఎన్నికలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శ్యామ్ లాల్, డైరెక్టర్లు స్వరూప, మలోత్ రవి, విఠల్ రెడ్డి, వీరేందర్ గౌడ్, చిన్న మల్లేష్, మామిండ్ల శ్రీశైలం, డి. విజయ్ కుమార్, అర్జున్, బి. శ్రీనివాస్ గౌడ్, తునికి సత్తెమ్మ, సొసైటీ ఎండీ సాయి దత్త చైతన్య, ఎస్‌బీఐ మేనేజర్ రవి శంకర్‌తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

జీరో యాక్సిడెంట్ జోన్గా మెదక్ ను తీర్చిదిద్దాలి



ప్రజాస్ఫూర్తి, మెదక్ జిల్లా:జీరో యాక్సిడెంట్ జోన్ గా మెదక్ ను తీర్చిదిద్దుతూ జిల్లాలో మాదకద్రవ్యాలు నియంత్రణపై పట్టు బిగించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో రోడ్డు ప్రమాదాల నివారణ మాదకద్రవ్యాల నిర్మూలనపై అదనపు ఎస్పీ విక్రాంత్ సింగ్ , జిల్లా అధికారులతో కలిసి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జీరో యాక్సిడెంట్ జోన్ గా మెదక్ ను తీర్చిదిద్దాలని, మాదకద్రవ్యాల నిర్మూలనకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. రోడ్డు భద్రత మరియు మాదకద్రవ్యాల నిరోధం అనేవి సమాజ రక్షణలో అత్యంత కీలకమైన అంశాలు అని అన్నారు.గత సమావేశంలో చర్చించిన అంశాలపై ఆర్ అండ్ బి నేషనల్ హైవే సమన్వయంతో చేపట్టిన అంశాలపై అడిగి తెలుసుకున్నారు. బ్లాక్ స్పాట్స్ (ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలు) గుర్తించడం, సైన్ బోర్డుల ఏర్పాటు, మరియు స్పీడ్ బ్రేకర్ల నిర్మాణం వంటి పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు హెల్మెట్ లేకపోవడం, డ్రంక్ అండ్ డ్రైవ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్‌లపై కఠినమైన జరిమానాలు విధించాలన్నారు.మాదకద్రవ్యాల రవాణా, విక్రయాల నిర్మూలన కోసం మేరకు ఈ సమన్వయ సమావేశాలు ద్వారా ముందుకు పోవాలన్నారు. పాఠశాలలు, కళాశాలల సమీపంలో గంజాయి, డ్రగ్స్ అమ్మకాలపై కఠిన చర్యలు తీసుకోవడం మరియు విద్యార్థుల రక్షణ కోసం విద్యాసంస్థల్లో యాంటీ డ్రగ్ కమిటీలను ద్వారా ప్రణాళిక అబద్ధమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. రోడ్డు, మార్గాల ద్వారా జిల్లాలోకి వచ్చే మాదకద్రవ్యాల రవాణాను అరికట్టేందుకు ఎక్సైజ్ మరియు పోలీస్ శాఖలు సంయుక్తంగా ప్రత్యేక నిఘా ఉంచుతున్నాయి.అదనపు ఎస్పి వికాంత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నామని, మాదకద్రవ్యాలు వినియోగించడం చట్టరీత్యా నేరమని తనిఖీలు ద్వారా చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గణేశ్వర్, పోలీస్, రవాణా, ఇతర శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ధార్ కుభీర్, బెల్గావ్ గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు భూమిపూజ

* ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్



ప్రజాస్ఫూర్తి, ఖైంసా: నిర్మల్ జిల్లా కుభీర్ మండలంలోని ధార్ కుభీర్, బెల్గావ్ గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు ముధోల్ శాసనసభ్యులు శ్రీ పవార్ రామారావు పటేల్ గారు భూమిపూజ నిర్వహించారు.ధార్ కుభీర్ గ్రామంలో మహిళా సమైక్య సంఘ భవనం, గోదాం నిర్మాణంతో పాటు బెల్గావ్ గ్రామంలో వీహో భవనాలు, అంగన్‌వాడీ కేంద్రం, గోదాం నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ఎమ్మెల్యేను కలిసి తమ గ్రామాల్లో నెలకొన్న ప్రధాన సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా ధార్ కుభీర్ నుంచి బెల్గావ్ వరకు రహదారి సౌకర్యం సరిగా లేక రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. గ్రామ ప్రజల ప్రయాణ సౌకర్యార్థం బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. అదేవిధంగా ఇరిగేషన్ పరిధిలో చెరువు నుంచి పంట పొలాలకు సాగునీరు అందించేందుకు రెండు కెనాల్స్ నిర్మించాలని బెల్గావ్ గ్రామస్థులు ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు.గ్రామస్థుల విజ్ఞప్తులపై స్పందించిన ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. చెరువుల మరమ్మతులు, నీటి నిల్వ కోసం కెనాల్ నిర్మాణం, పంట పొలాలకు వెళ్లేందుకు రహదారుల ఏర్పాటు, విద్యుత్ స్తంభాల ఏర్పాటు వంటి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అలాగే గ్రామాల మధ్య రాకపోకలు సులభతరం చేసేందుకు బీటీ రోడ్ల నిర్మాణం, గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం వంటి అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. భూగర్భ జలాలను పెంపొందించేందుకు ఇంకుడు గుంతల నిర్మాణం వంటి కార్యక్రమాలను కూడా చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను నిరంతరం ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ గారు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, మండల సీనియర్ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ప్రజలకు హాని చేసే ఎటువంటి పరిశ్రమలనైనా విడిచి పెట్టేది లేదు

* బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్‌అన్నారు



కుత్బుల్లాపూర్,ప్రజాస్ఫూర్తి: ప్రజలకు హాని చేసే ఎటువంటి పరిశ్రమలనైనా విడిచి పెట్టేది లేదని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్‌అన్నారు. సీఎంసీ నిజాంపేట్ సర్కిల్ బాచుపల్లి లోని కావ్య రెవెన్యూ కాలనీ, తన్వి హిల్స్ కాలనీల పరిధిలో గత కొద్ది రోజులుగా సమయపాలన లేకుండా విచ్చలవిడిగా పరిశ్రమల నుండి వెలువడే దుర్గంధంతో తాము తీవ్రంగా ఇబ్బంది పడుతున్నామని ఆయా కాలనీల వాసులు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ దృష్టికి తీసుకురాగా మంగళవారం బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ఆయా కాలనీలలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులతో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా గత ఎనిమిది నెలలుగా సమీప పరిశ్రమల నుంచి వెలువడుతున్న వాయు కాలుష్యంతో తీవ్ర అవస్థలు పడుతున్నామని, ఈ విషయాన్ని అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లిన పట్టించుకోవడంలేదని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యమే తనకు ప్రధాన ప్రాధాన్యతనని, , ప్రజలకు హాని చేసే పరిశ్రమలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఫోన్ ద్వారా ఉన్నతాధికారులను ఆదేశించారు. తన్వి హిల్స్ కాలనీలో నిరుపయోగంగా ఉన్న త్రాగునీటి వాటర్ ట్యాంకును వెంటనే ఉపయోగంలోకి తీసుకువచ్చి ప్రజలకు త్రాగునీటి ఎద్దడిని తీర్చడంతో పాటు పార్కు స్థలాన్ని అభివృద్ధి చేసి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ప్రజలకు అందించేలా అభివృద్ధి పరచాలన్నారు.ఈ కార్యక్రమంలో సర్కిల్ ఉప కమిషనర్ సాబేర్ అలీ, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ రాజేందర్, వాటర్ వర్క్స్ డీజీఎం రజనీకాంత్ రెడ్డి, ఏఈ ప్రవీణ్, కావ్య ఎవెన్యూ కాలనీ అధ్యక్షులు శ్రీకాంత్, సభ్యులు భరత్, విజయ్, ఆర్కే, సంపత్, కె. ప్రసాద్, శ్రీధర్, తన్విహిల్స్ కాలనీ అధ్యక్షులు రమేష్, ప్రధాన కార్యదర్శి వంశీకృష్ణ, సభ్యులు కళ్యాణ్, అన్వేష్, సతీష్, అభి, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయప్రసాద్, పాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు బాలాజీ నాయక్, మాజీ కో ఆప్షన్ సభ్యులు అభిషేక్ రెడ్డి, సలీం, చంద్రగిరి సతీష్, నాయకులు శ్రీకర్ గుప్తా, మధుసూదన్ రెడ్డి, భిక్షపతి, స్వామి, సాంబశివరెడ్డి, బొబ్బ శ్రీను, ప్రదీప్ తాళ్లూరి, దశరథ, ముత్యాలు, చంద్రయ్య, మహమ్మద్ సలీం, స్టాలిన్ రెడ్డి, సతీష్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీపై కాంగ్రెస్ కార్యకర్తలకు పిట్టల నాగరాజు పిలుపు

* ప్రజలకు అవగాహన కల్పిస్తూ పంపిణీ కేంద్రాల వద్ద అందుబాటులో ఉండాలి



మల్కాజిగిరి ,ప్రజాస్ఫూర్తి: తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంపై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని 185వ డివిజన్ వినాయక్‌నగర్ కాంగ్రెస్ అధ్యక్షుడు పిట్టల నాగరాజు పిలుపునిచ్చారు.ఈసందర్భంగా ఆయన కాంగ్రెస్ కుటుంబ సభ్యులు, పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియలో భాగంగా ప్రజలకు పంపిణీ కేంద్రాల వివరాలు, సంబంధిత సమాచారం తెలియజేయడంలో కార్యకర్తలు చురుకైన పాత్ర పోషించాలని కోరారు. ప్రతి కార్యకర్త ప్రజలకు అందుబాటులో ఉంటూ, అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియపై అవగాహన కల్పించాలని సూచించారు. ముఖ్యంగా పంపిణీ కేంద్రాల వద్ద ఉదయం 10 గంటలకు కార్యకర్తలు హాజరై ప్రజలకు అవసరమైన సమాచారం అందిస్తూ, వారికి సహకరించాలని పిట్టల నాగరాజు కోరారు.ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా క్షేత్రస్థాయిలో పనిచేయాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని ఆయన పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడంలో పార్టీ శ్రేణులు ముందుండాలని పిలుపునిచ్చారు."కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల సంక్షేమానికి కట్టుబడి పనిచేసే పార్టీ" అని పిట్టల నాగరాజు పేర్కొంటూ, స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని కోరారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యే లక్ష్యం


షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

ప్రజాస్ఫూర్తి ,షాద్నగర్:ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే తమ ప్రధాన లక్ష్యమని షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల మండల విద్యాధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల మండల విద్యాధికారులు పాల్గొన్నారు.



అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

: కడకంచి బాలమణి శ్రీనివాస్



జనగామ, ప్రజాస్ఫూర్తి : జిల్లా కేంద్రంలో ని తహసీల్దార్ కార్యాలయంలో మంగళ వారం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ కడకంచి బాలమణి శ్రీనివాస్, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా పట్టణానికి చెందిన 19 మంది,రూరల్ ప్రాంతానికి చెందిన 17 మంది లబ్ధిదా రులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కడకంచి బాలమణి మా ట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సహా యం అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పేద, మధ్యతరగతి కు టుంబాలకు కల్యాణలక్ష్మి, షాదీ ముబా రక్ పథకాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని పేర్కొన్నారు.అర్హులైన లబ్ధి దారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుం డా కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల ను అందిస్తోందని తెలిపారు.

జనగామలో 16 చెత్త సేకరణ ఆటోలు ప్రారంభం



జనగామ, ప్రజాస్ఫూర్తి: జనగామ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నూతనంగా కొనుగోలు చేసిన 16 చెత్త సేకరణ ఆటోలను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ కడకంచి బాలమణి శ్రీనివాస్ మున్సిపల్ సిబ్బంది, కౌన్సిలర్లు, అధికారులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ బాలమణి మాట్లాడుతూ జనగామ అభివృద్ధికి అధికారులు, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని అన్నారు.మున్సిపాలిటీని పరిశుభ్రంగా ఉంచడంలో చెత్త సేకరణ ఆటోలు కీలకంగా పనిచేస్తాయని పేర్కొన్నారు.సహపంక్తి భోజనం ద్వారా సిబ్బందిలో ఐక్యత, పరస్పర సహకారం మరింత పెరుగుతుందని తెలిపారు.కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్, కమిషనర్, కౌన్సిలర్లు, అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి వ్యాఖ్యలను నిరసిస్తూ దిష్టిబొమ్మ దహనం



ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందూ దేవుళ్ళను ప్రాంతాల వారిగా విడదీసి మాట్లాడటాన్ని ఖండిస్తూ బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ముస్తాబాద్ మండల కేంద్రంలో దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు సొల్ల క్రాంతి కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందూ దేవుళ్ళ పట్ల వేరు వేరు వాక్యాలు చేసి, రాముడు ఉత్తరాది వేరు... శివుడు దక్షిణాది వేరు... అని హిందూ దేవుళ్ళను విడదీసి మాట్లాడటాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు కాసోడి రమేష్, గుండవేణి తిరుపతి, చిట్నీని శ్రీనివాస్ రావు, మార్గాల వేణుగోపాల్, శక్తి కేంద్ర ఇన్‌చార్జిలు కటకం మహేష్, దీటి సత్తయ్య తదితరులున్నారు.

ఆడపిల్లలు అన్ని రంగాల్లో ముందుండాలి

*** బిజెపి మేడ్చల్ జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు స్రవంతి రావు**



జగద్గిరిగుట్ట, ప్రజాస్ఫూర్తి: ఆడపిల్లలు అన్ని రంగాల్లో ముందుండాలని సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు మెంబరు , బిజెపి మేడ్చల్ జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు స్రవంతి రావుఅన్నారు.మంగళవారం బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు పరిష వేణు ఆధ్వర్యంలో 281 డివిజన్ లోని గాంధీనగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులకు నరేంద్ర మోడీ ఏర్పాటుచేసిన 'జన్ ఔషధి కేంద్రా సానిటరీ పాడ్స్ ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఆడపిల్లలు సమాజంలో ఎదురవుతున్న పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలని రేపటి దేశ భవిష్యత్తుకు ఆడపిల్లల పాత్ర ఎంతో ఉందని దానికి ఆడపిల్లలు అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. జిల్లా కౌన్సిల్ సభ్యులు పరిష వేణు మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన జెనరిక్ మందులను అత్యంత తక్కువ ధరలకు అందించడానికి కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ప్రత్యేక మందుల దుకాణాలు వీటి ద్వారా ఎన్నో లక్షల మందికి మేలు జరుగుతుందని తెలియజేశారు .ప్రధాని మోడీ చేపట్టిన అనేక సంక్షేమ పథకాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బిజెపి నాయకులు శివకుమార్ ముదిరాజ్, చంద్రప్రకాష్ ముదిరాజ్, మౌనిక , లావణ్య, ఓం ప్రకాష్, గణేష్ తదితరులుపాల్గొన్నారు.

ముమ్మరంగా వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళిక



కూసుమంచి, ప్రజా స్ఫూర్తి: కూసుమంచి మండల వ్యాప్తంగా ముమ్మరంగా వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామసభలు నిర్వహిస్తూ పనులను గుర్తిస్తున్నట్లు ఎంపీడీవో జశ్వంత్ కుమార్, ఏపీవో బాబు తెలిపారు. మంగళవారం వి బి జి రామ్ జి పథకం అమలులో భాగంగా ఈశ్వర్ మాదారం, నేలపట్ల, పెరికసింగారం, గైగోల్లపల్లి, సంధ్య తండా, నాయకన్ గూడెం, మంగళ్ తండా, మునిగేపల్లి, కోక్య తండా, లోక్య తండా, పంచాయతీలలో గ్రామ సర్పంచుల అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమాల్లో సామాజిక పటం, సహజ వనరుల పటం ప్రజల భాగస్వామ్యంతో గీయించి పనులను గుర్తించడం జరిగినట్లు అధికారులు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న వి బి జి రామ్ జి పథకం ప్రతి గ్రామంలో విజయవంతంగా అమలయ్యే విధంగా కిందిస్థాయి నుంచి ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని కోరారు. కార్యక్రమం అమలులో సర్పంచులు కీలక పాత్ర వహించాలని వారు తెలిపారు. అందరి సహకారంతోనే పథకం విజయవంతం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఏపీవో తో పాటు ఇంజనీరింగ్ కన్సల్టెంట్, గ్రామ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు,ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్లు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పల్లె నుంచి ప్రతిభకు... ప్రతిభ నుంచి విజయానికి!

క్రీడాకారులకు ఘన సత్కారం



ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం:కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలోని మంగళవారం 12వ తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో పతకాలు సాధించిన క్రీడాకారులను ఘనంగా సత్కరించారు. విజేతలకు మెడల్స్ అందజేసి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యానగర్ కాలనీ ఉపసర్పంచ్ వాసిరెడ్డి మురళి, ప్రిన్సిపాల్ చిన్నప్ప, సెయింట్ ఆంథ్రూస్ హైస్కూల్ హెచ్ఎం రాజు, అడ్వకేట్ మరపాక రమేష్, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, పీఈటీలు, సింగరేణి ఉద్యోగులు పాల్గొని క్రీడాకారులను అభినందించారు.తెలంగాణ అథ్లెటిక్ అసోసియేషన్ సెక్రెటరీ కే. సారంగపాణి, అంతర్జాతీయ అథ్లెటిక్స్ కోచ్, ద్రోణాచార్య అవార్డు గ్రహీత నాగపురి రమేష్, జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ సెక్రెటరీ కే. మహీధర్, జిల్లా యువజన క్రీడల అధికారి పరంధామ రెడ్డి క్రీడాకారులను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.12వ తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో పతకాలు సాధించిన క్రీడాకారుల ప్రతిభను ఈ సందర్భంగా ప్రత్యేకంగా ప్రశంసించారు. వారి విజయాల వెనుక నిరంతరం శ్రమించిన కోచ్ డి. మల్లికార్జున్ రావును కూడా అభినందించారు.

కపాస్ కిసాన్ పథకం కింద పత్తి రైతులకు శిక్షణ



కూసుమంచి, ప్రజా స్ఫూర్తి: పత్తి రైతులకు కంపాస్ కిసాన్ పథకం ద్వారా శిక్షణ ఇస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారిని రామడుగు వాణి తెలిపారు.మంగళవారం కూసుమంచి మండలంలోని తురకగూడెం గ్రామంలో రైతులకు పత్తి పంటలో చీడపీడలు,తెగుళ్ల నివారణపై అవగాహన కార్యక్రమాన్ని కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు రాజేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం, వైరా శాస్త్రవేత్త డాక్టర్ పావని పత్తి పంటలో ప్రధానంగా వచ్చే చీడపీడలు, తెగుళ్లను గుర్తించడం, వాటి నివారణ, సమగ్ర సస్యరక్షణ చర్యలు తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి ఏడీఏ రాజేష్, కేవీకే శాస్త్రవేత్త పావని, సర్పంచ్ బుర్ర కృష్ణ, మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి , ఏఈఓ జానీ, రైతులు పాల్గొన్నారు.

రైతులకు అనుకూలంగా హార్వెస్టర్ అద్దె ఛార్జీలు

*** పంట నష్టం లేకుండా కోతలు.. సాంకేతిక ప్రమాణాలపై అవగాహన**



జనగామ,ప్రజాస్ఫూర్తి: రానున్న వరి కోతల సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని వరి కోత యంత్రాల (హార్వెస్టర్ల) గంట అద్దె ఛార్జీల నిర్ణయంపై వ్యవసాయ, రవాణా శాఖల అధికారులు, హార్వెస్టర్ యజమానులతో మంగళవారం సమన్వయ సమావేశం నిర్వహించారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది, నష్టం కలగకుండా అద్దె ఛార్జీలు రైతులకు అనుకూలంగా ఉండేలా నిర్ణయించాలని అధికారులు సూచించారు. అదే సమయంలో హార్వెస్టర్ యజమానుల నిర్వహణ ఖర్చులు, ఎదుర్కొంటున్న సమస్యలను పరిగణనలోకి తీసుకుని పరస్పర అవగాహనతో నిర్ణయం తీసుకోవాలని పేర్కొన్నారు.హార్వెస్టర్ యజమానులు మాట్లాడుతూ.. యంత్రాలను ప్రధానంగా వ్యవసాయ అవసరాలకే వినియోగిస్తున్నందున కమర్షియల్ పన్ను నుంచి మినహాయింపు కల్పించాలని కోరారు. హార్వెస్టర్ల నిర్వహణ ఖర్చులు, రైతులకు అందిస్తున్న సేవలను దృష్టిలో ఉంచుకుని టాక్స్ ఎగ్జెంప్షన్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.పంట కోత సమయంలో ధాన్యం నేలపై రాలిపోకుండా, వృథా కాకుండా, నాణ్యమైన కోత జరిగేలా యంత్రాల సాంకేతిక ప్రమాణాలను సక్రమంగా నిర్వహించాలని సమావేశంలో సూచించారు. ముఖ్యంగా ఆన్వీఎం, ఫ్యాన్ బ్లేడ్లు, మోటార్ సెట్టింగ్స్‌ను పంటకు అనుగుణంగా సర్దుబాటు చేయాలని, తాలు లేకుండా శుభ్రమైన ధాన్యం లభించేలా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.అద్దె రేట్లు, హార్వెస్టర్ల వినియోగ విధానం, కోత సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించేందుకు క్లస్టర్ స్థాయిలో సదస్సులు నిర్వహించాలని నిర్ణయించారు. వ్యవసాయ విస్తరణ అధికారులు (ఎఈఓలు) ఆధ్వర్యంలో రైతులకు పూర్తి సమాచారం అందించాలని సూచించారు. రానున్న కోతల సీజన్‌లో రైతులకు సకాలంలో యంత్రాలు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు పంట నష్టం లేకుండా కోతలు పూర్తయ్యేలా సంబంధిత శాఖలు, హార్వెస్టర్ యజమానులు సమన్వయంతో పనిచేయాలని అధికారులు పేర్కొన్నారు.సమావేశంలో జనగామ, పెంబర్తి తదితర మండలాలకు చెందిన హార్వెస్టర్ యజమానులు, సంబంధిత శాఖల అధికారులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

మౌలిక వసతులను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి

*** బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్**



కుత్బుల్లాపూర్,ప్రజాస్ఫూర్తి: రానున్న రోజుల్లో నియోజకవర్గంలో మౌలిక వసతులను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు.మంగళవారం సిఎంసి నిజాంపేట్ సర్కిల్ పరిధి విజయ దుర్గా కాలనీలో దాదాపు 90 లక్షల వ్యయంతో నూతనంగా చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై పనులకు శంకుస్థాపన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులను కల్పించాలనే లక్ష్యంతో కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని అన్నిప్రాంతాలలోగత 12 ఏళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి అభివృద్ధి పరిచామన్నారు. శివారు ప్రాంతాలలో రోజురోజుకు వెలుస్తున్నా నూతన కాలనీలలో ప్రాధాన్యత క్రమంలో చేపట్టి మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ ప్రవీణ్, విజయ దుర్గ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జి.రమణారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ శ్యాంసింగ్, ప్రధాన కార్యదర్శి తిరుపతిరెడ్డి, సభ్యులు ఎస్. రాకేష్ రెడ్డి, వెంకటరామిరెడ్డి, సుమన్, వైయస్, బి. సందీప్, విశ్వనాథ రెడ్డి, వినోద్, శివ నాగరాజు, యుగంధర్, దుర్గాప్రసాద్, పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు బాలాజీ నాయక్, మాజీ కో ఆప్షన్ సభ్యులు అభిషేక్ రెడ్డి, సలీం, చంద్రగిరి సతీష్, నాయకులు సాంబశివరెడ్డి, శ్రీకర్ గుప్తా, మధుసూదన్ రెడ్డి, స్వామి, దశరథ, ముత్యాలు, చంద్రయ్య, మహమ్మద్ సలీం, స్టాలిన్ రెడ్డి, మహిళా నాయకురాలు లతా రెడ్డి, కృష్ణ మంజరి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి మెడికల్ బోర్డు నిర్వాహణలో ప్రభుత్వ వైఫల్యం

:సిఐటియు



ప్రజాస్ఫూర్తి, కొత్తగూడెం :కొత్తగూడెం సింగరేణి లో మెడికల్ బోర్డులో అవినీతిని అరికడతామని చెప్పిన ప్రభుత్వం సంవత్సరకాలం పాటు బోర్డు నిర్వహించకుండా విజిలెన్స్ ఎంక్వైరీ పేరిట కాలయాపన చేసి కార్మిక కుటుంబాలకు అన్యాయం చేసిందని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మంద నరసింహారావు అన్నారు. కొత్తగూడెం బ్రాంచి కమిటీ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన నరసింహారావు మాట్లాడుతూ సింగరేణి మెడికల్ బోర్డు అవినీతి పై ప్రక్షాళన చేస్తామని అసెంబ్లీ సాక్షిగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చెప్పిన మాటలు సంవత్సర కాలం పాటు బోర్డు నిర్వాహణ కాలయాపనతో సింగరేణి కార్మికుల కుటుంబాలలో తీవ్రమైన ఆందోళనకు గురై ప్రభుత్వం పై విమర్శలు లేవనెత్తారని ఆరోపించారు. ఈ సందర్భంగా గత మూడు నెలలుగా బోర్డు నిర్వహించాలని ఆదేశించిన భట్టి తూతూ మంత్రంగా బోర్డు కు అప్లై చేసుకున్న వారిలో నెలకు 120 మందిని పిలిచి, హాజరైనా వారిలో 10 శాతం లోపు ఇన్వాలిడేషన్ చేసి, మరి కొందరిని పిట్ పర్ సేమ్ జాబ్, మరికొందరిని కార్పొరేట్ హై రిఫరల్ చేయడం, మరికొందరిని అన్ ఫిట్ పర్ అండర్ గ్రౌండ్ ఈ నిర్వాహణలో కార్మికులు తీవ్ర నిరాశకు గురౌతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం యాజమాన్యం కు ఆదేశించి ప్రతి నెల రెండు మెడికల్ బోర్డు లు నిర్వహించి ఇన్వాలిడేషన్ శాతం పెంచి కారుణ్య నియామకాలు కల్పించాలని అయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు బ్రహ్మాచారి , భూక్యా రమేష్, బ్రాంచి కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్, రాష్ట్ర కమిటీ సభ్యులు వై. వెంకటేశ్వరరావు, శ్రీరామ్మూర్తి, కొత్తపల్లి రమేష్ బాబు, గడల నరసింహారావు, పి.వి.లక్ష్మీనారాయణ, కే. సమ్మయ్య, కరుణాకర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత మహిళలకు అండగా నిలవండి

*** సఖి సిబ్బందికి జడ్జి స్వాతి మురారి సూచన**



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి: స్థానిక సఖి (వన్ స్టాప్) కేంద్రాన్ని,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి స్వాతి మురారి, మంగళవారం తనిఖీ చేశారు.తనిఖీలో భాగంగా, బాధితులకు అందుతున్న పునరావాసం, కౌన్సిలింగ్,న్యాయ సహాయం,షెల్టర్ హోమ్ వసతులు, భద్రత,పరిశుభ్రతను ఆమె స్వయంగా పరిశీలించారు. రిజిస్టర్లు,దైనందిన నివేదికలు, కేసుల రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి,సిబ్బంది పనితీరును అడ్మిన్ స్టేటర్ శ్రావణిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం,సిబ్బందితో సమావేశమై మాట్లాడుతూ, ఆపదలో ఉన్న మహిళలు కేంద్రానికి రాగానే,తక్షణమే స్పందించి వైద్య, న్యాయ,పోలీసు సాయం అందించాలన్నారు. హింసకు గురైన మహిళలు తీవ్ర ఆందోళనలో ఉంటారు కాబట్టి, వారికి పటిష్టమైన కౌన్సిలింగ్ ఇచ్చి, మానసిక స్థైర్యం కల్పించాలని సూచించారు.చట్ట పరమైన హక్కులపై అవగాహన కల్పించడంతో పాటు, ఉచిత న్యాయ సహాయం అందేలా డీఎల్ఎస్ఏ తో నిరంతరం సమన్వయం చేసుకోవాలని తెలిపారు. బాధితులకు కొండంత అండగా నిలవాలని పిలుపునిచ్చి, ఇప్పటివరకు సిబ్బంది అందిస్తున్న సేవలను అభినందించారు.ఈ కార్యక్రమంలో సఖి కేంద్రం అడ్మిన్ స్టేటర్ శ్రావణి,లీగల్ ఎయిడ్ కౌన్సిలర్ ఉష, మానసిక సామాజిక సలహాదారు సరస్వతి,సిబ్బంది స్వాతి, లావణ్య, శోభ, తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణ నంది అవార్డు అందుకున్న జర్నలిస్ట్ శ్రీనివాస్ కు ఘన సన్మానం



చిగురుమామిడి, ప్రజాస్ఫూర్తి : సామాజిక కార్యకర్త పత్తెం శ్రీనివాస్‌కు ప్రతిష్టాత్మక స్వర్ణ నంది అవార్డు రావడం పట్ల మండల కేంద్రంలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.ఈ సందర్భాన్ని పురస్కరించుకుని చిగురుమామిడిలో సింగిల్ విండో చైర్మన్ చిట్టుమల్ల రవీందర్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అందే సురేష్ ఆధ్వర్యంలో ఆయనకు ఘన సత్కారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పత్తెం శ్రీనివాస్ సమాజానికి చేసిన సేవలను నాయకులు కొనియాడారు.ఆయన సేవలను గుర్తిస్తూ స్వర్ణ నంది అవార్డు దక్కడం చిగురుమామిడి మండలానికే గర్వకారణమని వారు పేర్కొన్నారు. అనంతరం శ్రీనివాస్‌కు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా సత్కరించి,భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పురస్కారాలు అందుకోవాలని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆకవరం భవాని శివప్రసాద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బడుగులు దేవేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు పశ్చిమట్ల జగన్ గౌడ్, డైరెక్టర్లు పోటు మల్లారెడ్డి, శ్రీరామోజు రాజకుమార్, చింతపుల సాయన్న,చాడ మహిపాల్ రెడ్డి, పిల్లి కొమురయ్య,కుతాటి తిరుపతి,బొమ్మగాని పరుశురాములు గౌడ్, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సర్పంచ్ పదవి అనేది అధికారం కాదని.. ప్రజలు అప్పగించిన బాధ్యత

*** ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



ప్రజాస్ఫూర్తి , షాద్నగర్: సర్పంచ్ పదవి అనేది అధికారం కాదని.. ప్రజలు అప్పగించిన బాధ్యత అని, ఆ బాధ్యతను ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో నిర్వర్తించినప్పుడే పల్లె సీమలు ప్రగతి వెలుగులను చూస్తాయని షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు.మంగళవారం పట్టణంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో మండల స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతులు మెరుగుపరచడంతో పాటు ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే సూచించారు. గ్రామాల సమగ్ర అభివృద్ధికి అందరూ బాధ్యతగా పనిచేయాలని అన్నారు. ఈ సమావేశంలో పీఏసీఎస్ చైర్మన్ చల్లా శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి యువ టూరిజం క్లబ్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు కలెక్టర్ అభినందన



ప్రజాస్ఫూర్తి,ఖైరతాబాద్ : ఇటీవలి హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి వైటీసీ పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మంగళవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో అభినందించారు.కళాశాల విభాగంలో ప్రభుత్వ జూనియర్ మహిళా కళాశాల (జీజేసీబాలికల, నిర్మల్) ద్వితీయ సంవత్సరానికి చెందిన 8 మంది విద్యార్థినులు, నృత్య పోటీల్లో రాష్ట్రస్థాయిలో ద్వితీయ బహుమతి సాధించారు. పాఠశాల విభాగంలో ఖానాపూర్ జెడ్పీ హెచ్ఎస్ పాఠశాలకు చెందిన 8 మంది విద్యార్థినులు ప్రోత్సాహక బహుమతి సాధించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను విద్యార్థులకు, శిక్షకులకు జిల్లా కలెక్టర్ శాలువాలతో సన్మానించి, ప్రశంసా పత్రాలు అందించారు. అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్ ఛార్జ్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాథోడ్ రమేష్, డిఈఓ భోజన్న, డిఐఈఓ పరశురామ్, డిఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, డిపిఓ శ్రీనివాస్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి దయానంద్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్స్ సమాజానికి మార్గదర్శకులు

*** హెచ్ఎం జ్యోతి**



ప్రజాస్ఫూర్తి , కొత్తగూడెం :సుజాతనగర్ మండలం సుజాతనగర్ హై స్కూల్ నందు సీనియర్ సిటిజన్స్ వారోత్సవాలలో భాగంగా జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పాఠశాల లో విద్యార్థులకు తాతా, నాయనమ్మ, అమ్మమ్మలను, తల్లిదండ్రులను భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలను మరువకుండా చైతన్యం కలిగిస్తూ పాదపూజ చేయించి, ప్రతిజ్ఞ ను పాఠశాల హెచ్ఎం జ్యోతి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్స్ అధ్యక్షులు కొల్లు నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇదే పాఠశాలలో పూర్వ విద్యార్థులమైన మా ద్వారా కార్యక్రమం నిర్వహించడం చాలా గర్వంగా భావిస్తున్నామని ఆయన అన్నారు . సెక్రటరీ సురేష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఇలాంటి కార్యక్రమాలు ద్వారా క్రమశిక్షణ తో పెరిగి దేశానికి సేవ చేసే మంచి పౌరులుగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం పాఠశాల హెచ్ఎం మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ సమాజానికి మార్గదర్శకులు అని ఆమె అన్నారు . ఈ కార్యక్రమంలో ప్రముఖ డాక్టర్ పోటు రాఘవరావు , ఐసిడిఎస్ సూపర్వైజర్లు వెంకటరమణ, మణి, సంఘ సభ్యులు జోసెఫ్ , రాజేంద్రప్రసాద్ , దండమూడి రవీంద్ర, గురుమూర్తి, బాబు ప్రసాద్, తిరుపతి రెడ్డి, రాజు, కాశీం, తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య మిత్ర మండలి ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు సహాయం



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: పేద ఆర్యవైశ్యులకు ఏ కష్టమొచ్చిన సూర్యాపేట ఆర్యవైశ్య మిత్రులు ముందు ఉంటారని ఆర్యవైశ్య మిత్రులు తప్సీ గాంధీ, కలకోట లక్ష్మయ్య పోతుగంటి వెంకటేశ్వర్లు, చల్లా సత్యనారాయణ లు తెలిపారు. మంగళవారం ఆర్యవైశ్య మిత్రులు మరియొక సారి తమ దాతృత్వాన్ని నిరూపించు కున్నారు. సూర్యాపేట కు చెందిన మిర్యాల సంపత్ కూతురు చదువు నిమిత్తం 28 వేల రూపాయలకు గాను 10 వేల రూపాయలు మిర్యాల రామ మూర్తి ద్వారా,దాతలు కుక్కడపు శ్రీనివాస్ యామా ప్రభాకర్, కర్నాటి శ్రీనివాస్ కక్కిరేణి శ్రీనివాస్ ,చల్ల పాండయ్య పబ్బతి వేణుమాధవ్, గజ్జల రవీందర్, గజ్జల మురళి, నకిరేకంటి భరత్, పబ్బతి ప్రవీణ్, తిపిరిశెట్టి కళ్యాణ్, పాలవరపు వెంకటేశ్వర్లు రాణి, దేవరశెట్టి నాగరాజు ,పోతుగంటి మల్లికార్జున్ , తిరుమల ప్లే వుడ్స్ ,పెనుకొండ మల్లికార్జున్ ,దోగుపర్తి ప్రవీణ్ ,రాచకొండ శ్రీనివాస్, అడ్డగూడూరు శ్రీనివాస్,భానుపురి సేవా బృందం, ప్రొద్దుటూరు నాగప్రసాద్ ,చల్లా మధు,గ్రంధి రవీందర్ ,నూక వెంకటేశం గుప్తా,కందిమల్ల మధు,ఇమ్మడి సందీప్, సింగిరికొండ సుకుమార్ , తెడ్ల కిషోర్ ,మనసాని నాగేశ్వర రావు ల ద్వారా 18 వేలు మొత్తం సేకరించి 28 వేలు ఆర్థిక సహకారం అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సహకరించిన ఆర్యవైశ్యులకు ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు ఆర్య వైశ్య నాయకులు పాల్గొన్నారు.

నల్గొండ పట్టణంలో లీగల్ మెట్రాలజీ శాఖ తనిఖీలు – 13 కేసులు నమోదు



ప్రజాస్ఫూర్తి, నల్గొండ : నల్గొండ పట్టణంలోని వివిధ కూరగాయల దుకాణాలు, ఇనుము,హార్డ్‌వేర్ దుకాణాలు శానిటరీ దుకాణాలలో జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి శ్రీనివాసులు ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీలలో జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి శ్రీనివాసులు గారితో పాటు టెక్నికల్ అసిస్టెంట్ శ్రీ కె. వెంకటేశ్వర్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.తనిఖీల సందర్భంగా ఆయా వ్యాపార సంస్థలలో వినియోగిస్తున్న తూకాలు మరియు కొలతల పరికరాల ధృవీకరణ, స్టాంపింగ్ చెల్లుబాటు, తూకాలు మరియు కొలతల ఖచ్చితత్వం, అలాగే ప్యాకేజ్డ్ వస్తువులపై తప్పనిసరిగా ప్రకటించాల్సిన వివరాలు తదితర అంశాలను పరిశీలించారు.తనిఖీలలో లీగల్ మెట్రోలజీ యాక్ట్ , 2009 మరియు ప్యాకేజీడ్ కామడిటీస్ రూల్స్ నిబంధనలను ఉల్లంఘించినట్లు గుర్తించిన వ్యాపార సంస్థలపై మొత్తం 13 కేసులు నమోదు చేయడం జరిగింది. సంబంధిత కేసుల్లో నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు చేపట్టబడతాయిఅన్నారు.వ్యాపారులు తూకాలు మరియు కొలతల పరికరాలను నిర్ణీత కాలవ్యవధిలో ధృవీకరించించుకొని, చెల్లుబాటు అయ్యే స్టాంపింగ్‌తో మాత్రమే వినియోగించాలని, అలాగే ప్యాకేజ్డ్ వస్తువుల విషయంలో చట్టపరంగా నిర్దేశించిన అన్ని వివరాలను తప్పనిసరిగా ప్రకటించాలని జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి సూచించారు. వినియోగదారుల ప్రయోజనాల పరిరక్షణకు లీగల్ మెట్రాలజీ శాఖ ఆధ్వర్యంలో తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.

రైలు ప్రమాదంలో 350 గొర్రెలు మృతి

లక్ష రూపాయల నష్టపరిహారాన్ని అందించిన ఎమ్మెల్యే కుంభం



భువనగిరి, ప్రజాస్ఫూర్తి : పోచంపల్లి మండలం జూలూరు గ్రామానికి చెందిన గొర్రెల కాపరి కృష్ణయ్య కె పాల్ కొండమడుగు సమీపంలో గొర్రెల పైకి రైలు దూసుకెళ్లడంతో సుమారు 350 గొర్రెలు మృతి చెందిఅత్యంత విషాదా న్ని నింపింది మంగళవారం జరిగిన రైలు ప్రమాదంలో ఒకేసారి 350 గొర్రెలు మృతి చెందడంతో బాధితుడు కన్నీరు మునీరు అయ్యాడు.ఈ విషయం తెలిసిన వెంటనే స్పందించిన భువనగిరి ఎమ్మెల్యే శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు ఘటనా స్థలానికి చేరుకుని బాధితుడు కృష్ణయ్యను పరామర్శించారు. అనంతరం బాధిత కుటుంబానికి తక్షణ అండగా నిలుస్తూ రూ.1,00,000/ ఆర్థిక సహాయం అందజేశారు. అంతేకాకుండా రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, అలాగే షీప్ అండ్ గోట్ ఫెడరేషన్ చైర్మన్ , సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, బాధిత గొర్రెల కాపరికి ప్రభుత్వపరంగా నిబంధనల ప్రకారం పూర్తి నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంటా కాంగ్రెస్ పార్టీ నాయకులు గోలి పింగల్ రెడ్డి ఇంకా తదితర నాయకులు ఉన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత



వలిగొండ ,ప్రజా స్ఫూర్తి: వలిగొండ మండలానికి చెందిన 89 మంది కి52 లక్షల పైచిలుకు ప్రభుత్వం ద్వారా1 మంజూరైనసీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంగళవారం లబ్ధిదారులకు వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింద ఈ పంపిణీ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీఅధ్యక్షుడు పాశం సత్తిరెడ్డిమండల అధ్యక్షుడు బత్తిని సహదేవ్ నాయకులు తుమ్మల యుగంధర్ రెడ్డి ఎలిమినేటి సత్యనారాయణ కాసుల వెంకన్నగౌడ్ కూన పూరి శంకర్ ఎమ్మేలక్ష్మయ్య దండ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ను అరెస్టు చేయాలి సిపిఎం డిమాండ్

గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి : గరిడేపల్లి మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహం ముందు సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో భారత ఎన్నికల అధికారి నీ అరెస్టు చేయాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి సిపిఎం మండల కార్యదర్శి ఎస్ కె యాకూబ్ మాట్లాడుతూ స్వతంత్ర ప్రాతిపత్తి గల దేశ ఎన్నికల అధికారి జ్ఞానేష్ కుమార్ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వానికి ఒక ఏజెంట్లా ఎవరిస్తున్నారని అన్నారు వెంటనే అరెస్టు చేసి సర్వ క్రియతో దేశవ్యాప్తంగా తొలగించిన 12 కోట్ల చిలుకు ఓట్లని యధావిధిగా ఓటర్ జాబితాలో చేర్చాలని కోరారు ఇలాంటి



రాజ్యాంగాన్ని ఉల్లంఘించిన కమిషనర్ సభ్యులకు తెలియకుండా 14 సార్లు లోపాలను ఎత్తిచూపితే ఒక్కసారి కూడా వాటిపై దృష్టి సారించకుండా బిజెపికి అనుకూలంగా వ్యవహరించటం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు గతంలో ఎన్నికల అధికారిగా అతను తీసుకున్న నిర్ణయాలపై ఏకంగా పార్లమెంట్లో ఏప్రిల్ 2026 లో అవిసంస్థల తీర్మానం తీసుకొని అధికార బిజెపి గణేష్ కుమార్ ను ఎక్కించే పనిలో ఉందన్నారు. ఇద్దరు ఎన్నికల అధికారులు క్యాబినెట్ కార్యదర్శి సోమనాథులు కలిసి ఈ మార్పు చట్ట విరుద్ధమని ఫిర్యాదు చేసినప్పటికీ ప్రక్రియ అలా కొనసాగటం దుర్మార్గమని అన్నారు అరెస్టు చేసి జైల్లో పెట్టాలని భవిష్యత్తులో ఎవరు ఇలా చేయకుండా ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల సైదయ్య యానాల సోమయ్య దోసపాటి బిక్షం బి అర్జున్ మాజీ సర్పంచ్ ప్రేమగాని వెంకటేశ్వర్లు మీసాల మట్టయ్య బి శ్రీనివాస్ దోసపాటి బిక్షం మండవ సైదులు సుధాకర్ రాయిరాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

కీతవారిగూడెంలో భాగస్వామ్య గ్రామీణ విశ్లేషణ కార్యక్రమం

గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి: గ్రామీణ వ్యవసాయ అనుభవ కార్యక్రమంలో భాగంగా ఏలూరులోని సీహెచ్ఎస్‌డీ సెయింట్ థెరిస్సా కళాశాలకు చెందిన బి.ఎస్సీ. అగ్రికల్చర్ విద్యార్థినులు కీ త వా రి గూ డెం గ్రా మం లో భా గ స్వా మ్య గ్రా మీ ణ వి శ్లే ష ణ కా ర్య క్ర మా న్ని ని ర్వ హిం చా రు. ఈ సందర్భంగా గ్రామంలోని రైతులు, గ్రామస్థులకు భాగస్వామ్య గ్రామీణ విశ్లేషణ కార్యక్రమం యొక్క ప్రాముఖ్యత, ఉపయోగాలు మరియు గ్రామీణాభివృద్ధిలో దాని పాత్రపై బి.ఎస్సీ. అగ్రికల్చర్ విద్యార్థినులు అవగాహన కల్పించారు.గ్రామ ప్రజలు, రైతుల చురుకైన భాగస్వామ్యంతో గ్రామంలోని సమస్యలు, అవసరాలు, అందుబాటులో ఉన్న వనరులు , ప్రాధాన్యతలను గుర్తించి, వాటికి తగిన పరిష్కార మార్గాలను రూపొందించడంలో ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు.కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులు సామాజిక పటాన్ని రూపొందించి గ్రామంలోని కుటుంబాలు, పాఠశాల, తాగునీటి వనరులు, రహదారులు, ఆరోగ్య కేంద్రాలు వంటి ముఖ్యమైన వనరులను



గుర్తించారు. వనరుల పటంతో గ్రామంలో ఉన్న సాగుభూములు, నీటి వనరులు, పశుసంపద, పంటల పరిస్థితులను నమోదు చేశారు. కాలానుగుణ విశ్లేషణ ద్వారా పంటల సాగు కాలాలు, వర్షపాతం, నీటి లభ్యత, రైతులు ఎదుర్కొనే సీజనల్ సమస్యలను గ్రామస్థులతో చర్చించారు. సమస్యల ప్రాధాన్యత క్రమాన్ని నిర్ణయించేందుకు రైతులతో చర్చలు నిర్వహించి, గ్రామీణాభివృద్ధికి అవసరమైన చర్యలను సమిష్టిగా గుర్తించారు.ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు ఏ. నరేష్, ఆదర్శ్, గ్రామ సర్పంచ్ బొల్లేపల్లి రామనాధం, రైతులు గూడేపు శ్రీనివాస్, బడేటి అంజయ్య, బడేటి వినయ్, జ్యోతి, చిత్తలూరి అంజయ్య, బొల్లేపల్లి నాగమ్మ, ఎల్లావుల అంజయ్య, దాసరి నాగయ్యతో పాటు పలువురు రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని బి.ఎస్సీ. అగ్రికల్చర్ విద్యార్థినులు ఎం. నవ్యశ్రీ, ఆర్. మోనికా, వై. మనీషా, పి. హేమలత, ఐ. సత్యజ్యోతి, వై. సౌమ్య సమన్వయంతో నిర్వహించారు.ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రజలకు గ్రామ అభివృద్ధిలో వారి భాగస్వామ్యం యొక్క ప్రాధాన్యతపై అవగాహన కల్పించడంతో పాటు, విద్యార్థినులకు గ్రామీణ పరిస్థితులు, రైతుల సమస్యలు, వారి అవసరాలు మరియు వ్యవసాయ రంగంలోని వాస్తవ పరిస్థితులను ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం లభించింది. గ్రామస్థులు కార్యక్రమానికి సహకరించి, విద్యార్థినులతో తమ వ్యవసాయ అనుభవాలు, సమస్యలు మరియు అభిప్రాయాలను పంచుకున్నారు.

జర్నలిస్టుల సమస్యలపై ఆందోళన తప్పదు

*** టియుడబ్ల్యూజె కోశాధికారి మోతె వెంకట్ రెడ్డి**

ఉప్పల్, ప్రజాస్ఫూర్తి: జర్నలిస్టుల ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు కల్పించేందుకు రాష్ట్రప్రభుత్వం చర్యలు చేపట్టకపోతే ఆందోళన బాట తప్పదని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర కోశాధికారి మోతే వెంకటరెడ్డి హెచ్చరించారు. ఉప్పల్ నియోజకవర్గం సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం మల్లాపూర్ లో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వెంకటరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు జర్నలిస్టుల సంక్షేమం కోసం ఏమాత్రం చర్యలు చేపట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాపాలన పేరుతో జర్నలిస్టుల సంక్షేమానికి పెద్దపీట వేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనలు కాగితాలకే పరిమితమయ్యాయని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యలను వెంటనే



పరిష్కరించాలని, ఆరోగ్య భద్రతపై దృష్టి సారించాలని ఆయన కోరారు. ఇప్పటికైనా జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు మాట్లాడుతూ జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులందరికి అక్రిడిటేషన్ లు వచ్చేలా సంఘం పాటుపడిందని స్పష్టం చేశారు. ఐక్యమత్యంగా ఉంటేనే సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేయడం సులభతరం అవుతుందని పేర్కొన్నారు. జిల్లాలో అతిపెద్ద సంఘంగా జర్నలిస్టుల సంక్షేమం కోసం మన సంఘం ఎప్పుడు ముందుంటుందని స్పష్టం చేశారు. జిల్లా కార్యదర్శి డి వెంకట్ రామ్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు టి.మల్కయ్య, జిల్లా ఉపాధ్యక్షులు రాంప్రసాద్ శర్మ, కేసీ మోహన్, పంజాల శ్రీనివాస్ గౌడ్, అక్బర్, ఆదిమూలం శ్రీనివాస్, రంగు మల్లేష్, రమేష్, జిల్లా హెల్త్ కమిటీ కన్వీనర్లు కొలనుపాక చంద్రమౌళి, విజయ్ లు, టీయూడబ్ల్యూజే ఉప్పల్ నియోజకవర్గ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ డి సురేష్, ఉపాధ్యక్షులు రుద్రగోని నర్సింగ్, కోశాధికారి వేముల శంకర్, ఉప్పల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల తిరుపతిరెడ్డి, కాప్రా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జ్యోతిర్మయ చారి, ఉప్పల్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వడ్డేపల్లి కిషోర్, నియోజకవర్గంలోని జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నారాయణ స్కూల్‌లో ఘనంగా ఈకిడ్జ్ స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్



ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: పాల్వంచ నెహ్రూనగర్‌లోని నారాయణ స్కూల్ పాల్వంచ శాఖలో ఈకిడ్జ్ విద్యార్థులకోసం స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఖమ్మం ఏజీఎం రాంకీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం ఉ త్సా హ భ రి త వా తా వ ర ణం లో కొనసాగింది.ఈ సందర్భంగా ఏజీఎం రాంకీ మాట్లాడుతూ.. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి, తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని పెంపొందించడానికి, చిన్నారుల అభ్యసనాన్ని మరింత అర్థవంతంగా మార్చేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ పూరేటి నరసింహారావు మాట్లాడుతూ.. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు, సృ జ నా త్మ క త, ఆ త్మ వి శ్వా సం, కమ్యూనికేషన్ నైపుణ్యాలను చిన్ననాటి నుంచే తల్లిదండ్రులకు ప్రత్యక్షంగా పరిచయం చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.కార్యక్రమానికి హాజరైన తల్లిదండ్రులకు పాఠశాల ప్రవేశ ద్వారం వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బెలూన్ ఆర్చ్ ద్వారా ఘన స్వాగతం పలికారు. పీపీ 1, పీపీ 2 విద్యార్థుల కోసం ప్రత్యేక గదులను ఏర్పాటు చేసి, వారి అభ్యసన పురోగతి, ప్రతిభను ప్రతిబింబించేలా ఆకర్షణీయంగా అలంకరించారు. ఫీడ్‌బ్యాక్ బోర్డు, సెల్ఫీ కార్నర్లను కూడా ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో ప్రధాన ఆకర్షణగా విద్యార్థుల స్వయంప్రతిపత్తితో కూడిన ప్రదర్శన నిలిచింది. పీపీ 1, పీపీ 2 విద్యార్థులు లిటరసీ, న్యూమరసీ, తెలుగు, జనరల్ అవేర్‌నెస్ అంశాల్లో తాము నేర్చుకున్న విషయాలను తల్లిదండ్రుల ఎదుట ఎంతో ధైర్యంగా, స్పష్టంగా వివరించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ క్రాంతికుమార్, ఈకిడ్జ్ కోఆర్డినేటర్ నీలిమ, వైస్ ప్రిన్సిపాల్ పద్మ, అనూష, కావ్య, అఖిల, ఆమని, పీఈటీ వినయ్, ఏవో వీర, లైఫ్ స్కిల్ ట్రైనర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

వలిగొండలో ఘనంగా సేవా సంకల్ప అభియాన్

*** 'సాధన' ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం**



వలిగొండ, ప్రజాస్ఫూర్తి:భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రజాసేవ ప్రస్థానాన్ని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "సేవా సంకల్ప అభియాన్" కార్యక్రమాల్లో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలో చేపట్టారు. బిజెపి యాదాద్రి భువనగిరి జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు పదులది రాంచందర్ ఆధ్వర్యంలో మంగళవారం వలిగొండ మండలం టేకులసోమారం గ్రామంలోని "సాధన మానసిక వికలాంగుల కేంద్రం (ఆశ్రమం)" లో ఉన్న వ్యక్తులకు ప్రత్యేక ఆనందాన్ని పంచుతూ అన్నదాన (ఆహార వితరణ) కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్ మాట్లాడుతూ కేవలం రాజకీయం మాత్రమే కాకుండా సమాజంలో అట్టడుగున ఉన్నవారికి, ముఖ్యంగా మానసిక వికలాంగులు మరియు ప్రత్యేక శ్రద్ధ అవసరమైన వారికి చేతనైన సాయం అందించి వారి ముఖాల్లో ఆనందాన్ని చూడటమే ప్రధాని మోదీ స్ఫూర్తితో చేపట్టిన ఈ సేవా సంకల్ప అభియాన్ యొక్క ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ ఇటువంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పాలసీ సెల్ కన్వీనర్ సర్వే శ్రీనివాస్, జిల్లా ఉపధ్యక్షుడు పట్నం శ్రీనివాస్,జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి, వలిగొండ మండల అధ్యక్షులు, బోళ్ల సుదర్శన్,పట్టణ అధ్యక్షులు బలరాం, జిల్లా కార్యాలయ కార్యదర్శి మంగు నర్సింహా రావు,st మోర్చా అధ్యక్షులు వెంకటేష్, జిల్లా నాయకులు మహేష్ గౌడ్, బెల్లంకొండ కిరణ్, రాములు, రాజు యాదవ్, శ్రీకాంత్, మంద నర్సింహా, మందుల నాగరాజు, రంజిత్ రెడ్డి, వరురో శంకర్, గ్రామస్థులు పాల్గొన్నారు.

గ్రామీణ మహిళల సాధికారతే ప్రభుత్వ ప్రధాన ధ్యేయం

*** షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



ప్రజాస్ఫూర్తి ,షాద్నగర్: గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే గ్రామం, జిల్లాతో పాటు రాష్ట్రం పురోగమిస్తుందని, మహిళల సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని షాద్‌నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ తెలిపారు. కేశంపేట మండల పరిధిలోని వేములనర్వ క్లస్టర్ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన పల్లె మహిళా జీవనోపాధి కేంద్రాన్ని గురువారం ఆయన స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులు ఏర్పాటు చేసిన కూరగాయలు, రైతు పనిముట్ల స్టాల్స్ ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా డిఆర్డిఓ డిఆర్డిఏ ఎల్. శ్రీలత, అడిషనల్‌డిఆర్డిఓ డిఆర్డిఏ జోసఫ్, కేశంపేట్ మండల ఎంపీడీఓ రవిచంద్ర కుమార్, ఉద్యానశాఖ అధికారి హేమబిందు, పీఏసీఎస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి, వేముల నర్వ సర్పంచ్ సువర్ణ, సంగెం గ్రామ సర్పంచ్ వేణు గోపాల్, పుట్టొనిగూడ సర్పంచ్ బాస్కర్ నాయక్, ఎక్లాస్‌ఖాన్ పేట సర్పంచ్తరి శేఖర్ యాదవ్, వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ సర్పంచులు, పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సమష్టి కృషి

: ఇనుగాల శ్రీధర్

*** తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక.**

జనగామ, ప్రజాస్ఫూర్తి : తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (రిజి స్టర్ నంబర్ 327) జిల్లా నూతన కార్య వర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా బి.వీరాంజనేయు లు, కార్యదర్శిగా చెట్టిపల్లి నరేంద్రరెడ్డి, సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బి. రా జకుమార్, కోశాధికారిగా కే. నారోంతం రెడ్డి ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గా న్ని నాయకులకు పరిచయం చేసే కార్య క్రమంలో రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఇనుగా ల శ్రీధర్, కంపెనీ అధ్యక్షుడు మహేంద్ర రెడ్డి, రాష్ట్ర సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇలేష్ పాల్గొని నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు. కా ర్యక్రమంలో జనగామ అధ్యక్షుడు మూ ల మహేందర్, కార్యదర్శి కోతి విజయ్ కుమార్, కోశాధికారి బి.యాకయ్య, ఘ నపూర్ అధ్యక్షులు శ్రీధర్, కార్యదర్శి ఫ యాజ్, కోశాధికారి కృష్ణరాజు, కంపెనీ జాయింట్ సెక్రటరీ బి.ప్రశాంత్‌రెడ్డి, రా ష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ జి.రవీం దర్‌రెడ్డితో పాటు పలువురు కార్యవర్గ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.



మహిళల ఆరోగ్యానికి ఇవి శ్రీరామ రక్ష..

రోజూ తీసుకుంటే ఊహించని అద్భుతాలు..

నేటి ఉరుకుల పరుగుల జీవితంలో మహిళలు రెట్టింపు బాధ్యతలను మోస్తున్నారు. అటు ఆఫీసు పని, ఇటు ఇంటి బాధ్యతలను చక్కబెట్టే క్రమంలో తమ సొంత ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయడం పరిపాటిగా మారింది. ఫలితంగా చిన్న వయసులోనే తీవ్రమైన అలసట, హార్మోన్ల అసమతుల్యత, ఒత్తిడి, నిద్రలేమి వంటి సమస్యలు చుట్టుముడుతున్నాయి. అయితే వీటన్నింటికీ మన పురాతన ఆయుర్వేదంలో అద్భుతమైన పరిష్కారాలు ఉన్నాయని ప్రముఖ హెల్త్ కోచ్ డింపుల్ జాంగ్డా సూచిస్తున్నారు. ప్రతి మహిళ తన ఆహారంలో భాగం చేసుకోవాల్సిన మూడు ముఖ్యమైన మూలికల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

అశ్వగంధ

అశ్వగంధను కేవలం పురుషులకే పరిమితమైన మూలికగా చాలామంది భావిస్తారు. కానీ ఇది మహిళలకు ఒక సంజీవని లాంటిది. దీనిని అడాప్టోజెన్ అని పిలుస్తారు. ఇది శరీరంలో ఒత్తిడిని పెంచే కార్టిసాల్ హార్మోన్ స్థాయిలను తగ్గించి, నాడీ వ్యవస్థను ప్రశాంతపరుస్తుంది. థైరాయిడ్ గ్రంధి పనితీరును మెరుగుపరచడంలో, శరీరానికి తక్షణ శక్తిని ఇవ్వడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది. మార్కెట్లో లభించే అశ్వగంధ పొడిని గోరువెచ్చని పాలలో కలుపుకుని లేదా హర్బల్ టీ రూపంలో తీసుకోవచ్చు.

శతావరి (ఆస్పరాగస్): స్త్రీలకు అసలైన నేస్తం

ఆయుర్వేదంలో శతావరికి ఉన్న ప్రత్యేకతే వేరు. వంద రోగాలను నయం చేసే శక్తి దీని సొంతం. పీసీఓఎస్, సంతానలేమి, క్రమరహిత రుతుస్రావం వంటి సమస్యలతో బాధపడే మహిళలకు శతావరి అద్భుతంగా పనిచేస్తుంది. ఇది శరీరంలో ఈస్ట్రోజెన్ స్థాయిలను క్రమబద్ధీకరిస్తుంది. మీరు గర్భం దాల్చాలని ప్లాన్ చేస్తున్నా లేదా మెనోపాజ్‌లో ఉన్నా, శతావరి హార్మోన్లను అదుపులో ఉంచుతుంది. బాలింతలలో పాల ఉత్పత్తిని పెంచడానికి కూడా ఇది సహాయపడుతుంది. శతావరి పొడిని పాలు లేదా తేనెతో కలిపి రోజుకు ఒకసారి తీసుకోవడం శ్రేయస్కరం.

తులసి: మానసిక ఉల్లాసానికి మారుపేరు

ప్రతి ఇంట్లో ఉండే తులసి కేవలం పూజకే కాదు, ఔషధ గుణాల గని కూడా. తులసి శరీరంలో సెరోటోనిన్ విడుదలకు దోహదపడుతుంది. ఇది ఆందోళన, నిరాశను దూరం చేసి మనసును ఉల్లాసంగా ఉంచుతుంది.ఇది శరీరంలోని జీర్ణ అగ్నిని ప్రేరేపించి, జీవక్రియను వేగవంతం చేస్తుంది. దీనివల్ల బరువు తగ్గాలనుకునే వారికి, నీరసంగా ఉండేవారికి మంచి ఫలితం ఉంటుంది. ఉదయాన్నే ఖాళీ కడుపుతో 34 ఆకులను నమలడం లేదా తులసి టీ తాగడం వల్ల ఊపిరితిత్తులు, జీర్ణాశయం ఆరోగ్యంగా ఉంటాయి.

ముఖ్య గమనిక: నిపుణుల సూచన

ఆయుర్వేద మూలికలు సహజమైనవే అయినప్పటికీ, ప్రతి ఒక్కరి శరీర తత్వం వేరుగా ఉంటుంది. కాబట్టి వీటిని మీ దినచర్యలో భాగం చేసుకునే ముందు ఒకసారి ఆయుర్వేద వైద్యుడిని సంప్రదించడం ఉత్తమం. ముఖ్యంగా గర్భిణీలు, ఇతర మందులు వాడుతున్న వారు సరైన మోతాదు కోసం నిపుణుల సలహా తీసుకోవాలి.

ఆరోగ్యం అనేది బాధ్యత మాత్రమే కాదు, అది ఒక పెట్టుబడి. మహిళలు తమ ఆరోగ్యంపై దృష్టి పెట్టినప్పుడే కుటుంబం మొత్తం ఆరోగ్యంగా ఉంటుంది. ఈ మూడు మూలికలను సరైన పద్ధతిలో వాడి సహజసిద్ధమైన ఆరోగ్యాన్ని మీ సొంతం చేసుకోండి.



మీ పొట్ట కొవ్వు కరగాలంటే ఏది బెస్ట్ ఎక్సర్‌సైజ్?

ఆరోగ్యంగా ఉండాలన్నా, బరువు తగ్గాలన్నా వ్యాయామం తప్పనిసరి. అందులోనూ వాకింగ్, రన్నింగ్ అత్యంత ప్రజాదరణ పొందిన మార్గాలు. అయితే, వీటిలో ఏది త్వరగా ఫలితాన్ని ఇస్తుంది? ముఖ్యంగా పొట్ట చుట్టూ పేరుకుపోయిన మొండి కొవ్వును కరిగించడానికి ఏ వ్యాయామం ఎలా సహాయపడుతుంది.? వయస్సు, ఫిట్‌నెస్ స్థాయి, ఆరోగ్య స్థితిని బట్టి ఏది ఎంచుకోవాలో ఈ చిట్కాలు స్పష్టం చేస్తాయి. బరువు తగ్గడానికి సిద్ధమవుతున్న వారికి ఇది ఒక సరైన గైడ్.మీ శరీరానికి ఏది సరిపోతుంది? అనే విషయాలు ఇప్పుడు తెలుసుకుందాం.

కేలరీల ఖర్చు:

సాధారణంగా ఒక గంట పాటు వేగంగా నడవడం వల్ల సుమారు 200 నుండి 300 కేలరీలు ఖర్చవుతాయి. అదే ఒక గంట పాటు రన్నింగ్ చేస్తే 500 నుండి 800 కేలరీలు వరకు కరిగించవచ్చు. అంటే, తక్కువ సమయంలో ఎక్కువ కేలరీలు ఖర్చు చేయాలంటే రన్నింగ్ ఉత్తమ ఎంపిక.

పొట్ట కొవ్వుపై ప్రభావం:

పొట్ట చుట్టూ ఉన్న కొవ్వును కరిగించడానికి రన్నింగ్ చాలా వేగంగా పనిచేస్తుంది. ఇది శరీరంలోని మెటబాలిజం రేటును పెంచి, వ్యాయామం ముగిసిన తర్వాత కూడా కేలరీలు ఖర్చయ్యేలా చేస్తుంది. అయితే, నడక వల్ల కూడా క్రమంగా కొవ్వు తగ్గుతుంది, కానీ దీనికి ఎక్కువ సమయం పడుతుంది.

నడక:

వయసు పైబడిన వారు, అధిక బరువు (Obesity) ఉన్నవారు, కీళ్ల నొప్పులు లేదా గుండె సమస్యలు ఉన్నవారికి నడక సురక్షితం. ఇది గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఒత్తిడిని తగ్గిస్తుంది.

పరుగు:


వేగంగా బరువు తగ్గాలనుకునే యువకులు, ఎటువంటి ఆరోగ్య సమస్యలు లేనివారు రన్నింగ్ ఎంచుకోవచ్చు. ఇది ఎముకల బలాన్ని పెంచుతుంది.

జాగింగ్ vs రన్నింగ్:

రన్నింగ్ కంటే కొంచెం తక్కువ వేగంతో పరిగెత్తడాన్ని జాగింగ్ అంటారు. రన్నింగ్ చేయలేని వారు జాగింగ్‌తో ప్రారంభించి, నెమ్మదిగా వేగాన్ని పెంచవచ్చు.

ముఖ్యమైన చిట్కాలు:

ఏదో ఒక రోజు చేయడం కంటే, రోజూ కనీసం 3045 నిమిషాల పాటు వ్యాయామం చేయడం ముఖ్యం. కీళ్లపై ఒత్తిడి పడకుండా ఉండటానికి మంచి వాకింగ్ లేదా రన్నింగ్ షూస్ ధరించాలి. వ్యాయామంతో పాటు సరైన పోషకాహారం తీసుకున్నప్పుడే ఆశించిన ఫలితాలు వస్తాయి. మీరు ఇప్పుడే ఫిట్‌నెస్ ప్రయాణాన్ని ప్రారంభిస్తుంటే, నడకతో మొదలుపెట్టి నెమ్మదిగా రన్నింగ్‌కు మారడం మంచిది. మీ లక్ష్యం కేవలం ఫిట్‌నెస్ అయితే నడక సరిపోతుంది. అదే బరువు తగ్గడం అయితే రన్నింగ్ లేదా జాగింగ్ మేలు.



ఆరోగ్యకరమైన కళ్లను పొందండి!

స్పష్టమైన కంటిచూపు కోసం 7 సులభమైన టిప్స్..

ప్రస్తుతం డిజిటల్ యుగంలో స్మార్ట్‌ఫోన్లు, కంప్యూటర్లు, ఇతర స్క్రీన్‌లు ఉపయోగించడం అనేది కంటి ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపిస్తున్న విషయం తెలిసిందే. మనం ఎక్కువ సేపు స్క్రీన్‌ను చూసినా, కంటి కండరాలు అలసిపోతాయి, కళ్ళు పొడిబారతాయి. అంతేగాక, చూపు సమస్యలు పెరిగిపోతాయి. కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కోసం సరైన జీవనశైలి, పోషకాహారం, కొన్ని చిట్కాలు పాటించాల్సిన అవసరం ఉందని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

1. 20-20-20 సూత్రం:

అందరికీ తెలిసిన 202020 రూల్‌ని పాటించడం ద్వారా స్క్రీన్ చూడడం వల్ల కంటి కండరాలపై పడ్డ ఒత్తిడిని తగ్గించవచ్చు.
ప్రతి 20 నిమిషాలకు స్క్రీన్ చూడటం ఆపాలి. కనీసం 20 అడుగుల దూరంలో ఉన్న వస్తువును 20 సెకన్ల పాటు గమనించాలి. ఈ అలవాటు కంటి కండరాలకు విశ్రాంతి ఇచ్చి, కళ్ళు పొడిబారడం, అలసటను తగ్గిస్తుంది.

2. సరైన భంగిమ:

స్క్రీన్ కళ్లకు కనీసం ఒక చేతి దూరంలో ఉండాలి. స్క్రీన్ కంటి స్థాయికి కాస్త దిగువగా ఉండేలా పొజిషన్ చేయాలి. గదిలో తగినంత వెలుతురు ఉండాలి, మరీ చీకటి లేదా మరీ ఎక్కువ కాంతి ఉండకూడదు.

3. కనురెప్పలు వాల్చడం:

స్క్రీన్ ఉపయోగిస్తున్నప్పుడు కనురెప్పలు సరిగ్గా వాల్చడం చాలా ముఖ్యం. మీరు కనీసం 60% తక్కువగా కనురెప్పలు వాల్చే అవకాశం ఉంటుంది. కనురెప్పలు వాల్చడం వల్ల కళ్ళు తేమగా ఉంటాయి, కళ్ల పొడిబారడం తగ్గుతుంది.

4. నిద్ర, హైడ్రేషన్:

ప్రతిరోజూ 7-9 గంటల పాటు నిద్రపోవాలి. నిద్రలేమి వల్ల కళ్ళలో పొడిబారడం, కనురెప్పలు అవడం, దృష్టి మసకబారడం వంటి సమస్యలు వస్తాయి. ప్రతిరోజూ 8-10 గ్లాసుల నీరు తాగాలి. డీహైడ్రేషన్ వల్ల కూడా కళ్ళు పొడిబారతాయి.

5. UV రక్షణ:

బయట ఉన్నప్పుడు UV రక్షణ ఉన్న సన్‌గ్లాసెస్ ధరించండి. ఇది కంటి శుక్లాలు, రెటీనా సమస్యల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

6. పోకాహారం

కంటి ఆరోగ్యం ఆహారంపై ఆధారపడి ఉంటుంది. కంటికి సంబంధించిన కొన్ని ముఖ్యమైన పోషకాలు:
విటమిన్ A: క్యారెట్లు, బొప్పాయి
లూటిన్ & జింక్: ఆకుకూరలు (పాలకూర), గింజలు
ఒమేగా3 ఫ్యాటీ యాసిడ్స్: చేపలు, వాల్‌నట్స్, విత్తనాలు
సిట్రస్ పండ్లు: నారింజ, నిమ్మ

7. కంటి వ్యాయామాలు

కనురెప్పలు ఆర్పడం: కళ్ళను 10-15 సార్లు వేగంగా ఆర్పండి. ఆ తర్వాత కళ్ళు మూసి విశ్రాంతి తీసుకోండి.
కనుబొమ్మలను తిప్పడం: కళ్ళను నెమ్మదిగా వృత్తాకారంలో తిప్పండి. మొదట క్లాక్ వైజ్, తర్వాత యాంటీ క్లాక్ వైజ్.
దృష్టిని మార్చడం: మీ బొటనవేలును ముఖం దగ్గర ఉంచి దానిపై దృష్టి పెట్టండి, తర్వాత దూరంగా ఉన్న వస్తువుపై దృష్టి పెట్టండి.
ఈ చిట్కాలు కంటిపై ఒత్తిడిని తగ్గించి, చూపు దెబ్బతినకుండా కాపాడతాయి. అయితే, కంటి సమస్యలు సీరియస్‌గా మారితే.. వెంటనే డాక్టర్‌ను సంప్రదించడం మంచిది.





స్లమ్ డాగ్' నుంచి జుబేదా గా
జరీనా వహాబ్ గ్లింప్స్ రిలీజ్

డైనమిక్ ఫిల్మ్‌మేకర్ పూరి జగన్నాథ్, వెర్సటైల్ హీరో విజయ్ సేతుపతి పాన్‌ఇండియా యాక్షన్ డ్రామా 'స్లమ్ డాగ్: 33 టెంపుల్ రోడ్'. ఈ చిత్రం ప్రమోషనల్ మెటీరియల్ ఇప్పటికే సంచలనం సృష్టించింది. పూరి జగన్నాథ్, ఛార్మీ కౌర్ తమ పూరి కనెక్ట్స్ బ్యానర్‌పై జేబీ నారాయణరావు కొండ్రోల్లా జేబీ మోషన్ పిక్చర్స్ తో కలిసి ఈ చిత్రాన్ని గ్రాండ్ రూపొందిస్తున్నారు. ఇందులో టబు పవర్ ఫుల్ పోలీస్ అధికారిణి పాత్రను పోషిస్తున్నారు. ఆమె పాత్ర గ్లింప్స్‌కు కూడా మంచి స్పందన లభించింది. తాజాగా చిత్ర బృందం హార్ట్ టచింగ్ గ్లింప్స్‌ను విడుదల చేసింది. ఇందులో విజయ్ సేతుపతి అమ్మ జుబైదాగా జరీనా వహాబ్ పాత్రను పరిచయం చేశారు. తన జీవితంలో ఎదురైన అత్యంత బాధాకరమైన సంఘటనను జుబైదా గుర్తుచేసుకునే ఎమోషనల్ ఎపిసోడ్‌ను ఈ గ్లింప్స్‌లో చూపించారు. ఓ రైల్వే స్టేషన్‌లో చనిపోవాలని అనుకున్నానని.. కానీ ఆకలి వేధించడంతో చివరికి అడుక్కోవాల్సి వచ్చిందని ఆమె చెప్పే సన్నివేశం హృదయాన్ని హత్తుకునేలా ఉంది. ఒక బిచ్చగాడి జీవితంలో ఎదురయ్యే కఠినమైన, బయట ప్రపంచానికి పెద్దగా తెలియని వాస్తవాలను ఈ సన్నివేశం ఆవిష్కరిస్తుంది. అదే సమయంలో సినిమా కథలోని ప్రధాన భావోద్వేగాన్ని కూడా పరిచయం చేస్తుంది. బతుకు పోరాటం, ఆత్మగౌరవం, ఒక తల్లి భావోద్వేగ ప్రయాణాన్ని ఎంతో సహజంగా, మానవీయంగా చూపించిన ఈ సన్నివేశం ప్రేక్షకుల మనసును తాకేలా ఉంది. డిఫరెంట్ స్టోరీ టెల్లింగ్, డైనమిక్ ప్రజెంటేషన్ తో కట్టిపడేసే పూరి జగన్నాథ్.. తన కెరీర్‌లో ఇంటెన్స్ ఎమోషన్స్‌ను కూడా అంతే బలంగా హ్యాండిల్ చేశారు. జుబైదా పాత్ర పరిచయం కూడా రచయితగా, దర్శకుడిగా పూరి జగన్నాథ్ బలాన్ని మరోసారి చూపిస్తోంది. ఎంతో ఆకట్టుకునే సిట్యుయేషన్ ద్వారా భావోద్వేగాలతో కూడిన పాత్రను పరిచయం చేశారు. జరీనా వహాబ్ జుబైదా పాత్రలో అద్భుతమైన నటనను కనబరిచారు. పాత్రకు అవసరమైన డెప్త్, ఎమోషన్‌ను ఆమె తన నటనతో తీసుకొచ్చారు. ఈ పాత్ర కథకు బలమైన ఎమోషనల్ లేయర్‌ను యాడ్ చేస్తోంది. ఈ గ్లింప్స్‌లో విజయ్ సేతుపతితో పాటు ఇతర ప్రముఖ నటీనటులు కూడా కనిపించారు. సంయుక్త హీరోయిన్‌గా నటిస్తుండగా.. దునియా విజయ్, బ్రహ్మాజీ, వి.టి.వి. గణేష్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. సామ్ కె. నాయుడు సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీతం సమకూరుస్తున్నారు. సంతోష్ నూజిలా ఎడిటింగ్. 'స్లమ్ డాగ్: 33 టెంపుల్ రోడ్' తెలుగు, తమిళ్, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో పాన్‌ఇండియా రిలీజ్‌కు సిద్ధమవుతోంది.

లోకేష్ సినిమాలో పోలీస్ పాత్ర?



అల్లు అర్జున్ కథానాయకుడిగా అట్లీ రూపొందిస్తున్న 'రాకా' చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలున్నాయి. దీని తర్వాత తమిళ అగ్ర దర్శకుడు లోకేష్ కనకరాజ్‌తో బన్నీ ఓ సినిమా చేయబోతున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ సినిమా గురించి ఓ ఆసక్తికరమైన వార్త చక్కర్లు కొడుతున్నది. ఈ చిత్రంలో అల్లు అర్జున్ పోలీస్ పాత్రలో కనిపించనున్నాడట. గతంలో 'రేసుగుర్రం' చిత్రంలో అల్లు అర్జున్ పోలీస్ కామియో చేసిన విషయం తెలిసిందే. ఒకవేళ లోకేష్ కనకరాజ్ సినిమాలో బన్నీ పోలీస్ రోల్ పోషిస్తున్నది నిజమైతే.. ఆయన్ని పూర్తిస్థాయి కాప్‌రోల్‌లో చూడొచ్చని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 'రాకా' చిత్రం వచ్చే ఏడాది డిసెంబర్‌లో ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సినిమా షూటింగ్ పూర్తయిన తర్వాతే బన్నీలోకేష్ కనకరాజ్ సినిమా పట్టాలెక్కనుంది.



అనుమోల్ కథానాయికగా...

'హీరోయిన్ కావడం నా డ్రీమ్. ఆ ప్రయత్నంలో ఉండగా ఈ అవకాశం వచ్చింది. ఆడిషన్స్ చేసి నన్ను సెలక్ట్ చేశారు. ఇందులో నాది విలేజ్ నేపథ్యంలో సాగే ఎమోషనల్ క్యారెక్టర్. తొలి సినిమాలోనే నటనకు అవకాశం ఉన్న పాత్ర దొరకడం అదృష్టంగా భావిస్తున్నా' అని నటి దక్షిక. కె అన్నారు. దినేష్ తేజ్ సరసన ఆమె నటించిన చిత్రం 'తత్వం' మర్డర్ మిస్టరీ నేపథ్య కథాంశంతో రూపొందిన ఈచిత్రానికి అర్జున్ కోల దర్శకుడు. శీమకుర్తి వంశీకృష్ణ, శ్వేత వనపులేటి నిర్మాతలు. అక్టోబర్ 2న సినిమా విడుదల కానున్నది. ఈ నేపథ్యంగా సోమవారం హైదరాబాద్‌లో దక్షిక విలేకరులతో మాట్లాడింది. ఇందులోని తన పాత్రలో గ్రే షేడ్స్ ఉంటాయని, కిల్లర్ అన్వేషణలో హీరోకి సపోర్ట్ చేస్తూ ఉంటానని, జనరల్‌గా మలయాళంలో ఇలాంటి కథలు వస్తుంటాయని, తెలుగులో ఈ తరహా కథ రావడం ప్రథమమని, ప్రేక్షకులకు కొత్త అనుభూతినిచ్చే సినిమా ఇదని కథానాయిక దక్షిక పేర్కొన్నారు. దర్శకుడు అర్జున్ క్లారిటీతో సినిమా చేశారని, హీరో దినేష్ యాక్షన్ సీక్వెన్స్ చేసేటప్పుడు చాలా సహకరించారని, సాంకేతికంగా కూడా సినిమా అభినందనీయంగా ఉంటుందని దక్షిక తెలిపింది.



అరుదైన కథాంశంతో 'మయూఖ'

పాయల్ చంగప్ప ప్రధాన పాత్ర పోషించిన చిత్రం 'మయూఖ'. శ్రీతేజ్ ఎన్‌కే దర్శకత్వంలో శశిధర్ నల్ల నిర్మించిన ఈచిత్రం అక్టోబర్ 9న విడుదల కానున్నది. ఈ సందర్భంగా ఈ సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ని హైదరాబాద్‌లో నిర్వహించారు. 'మయూఖ' లాంటి సినిమాలు తెలుగులో అరుదుగా వస్తాయని, హాలీవుడ్, కొరియన్ సినిమాల స్థాయిలో సీజీ వర్క్ ఉంటుందని, సీట్ ఎడ్జ్ థ్రిల్లింగ్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చే సినిమా ఇదని డైరెక్టర్ శ్రీతేజ్ ఎన్‌కే తెలిపారు. ఈ సినిమా తర్వాత హీరోయిన్ పాయల్ చంగప్పను అంతా 'మయూఖ' అనే పిలుస్తారని నిర్మాత శశిధర్ అన్నారు. ఈ సినిమాలో భాగం కావడం పట్ల పాయల్ చంగప్ప ఆనందం వెలిబుచ్చారు. ఇంకా ఇతర పాత్రధారులు, మాస్టర్ షణ్ముఖ్ చరణ్, బేబీ మది నస్రీన్, నానాసీ కర్రీ, దేవ్‌డి, రఘు వాసి రెడ్డి, అభిలాష్ అద్దకూడా మాట్లాడారు.

ప్రభాస్ రివిల్ చేసిన 'రోమియో జూలియట్' మూవీ స్టోరీ గ్లింప్స్



హర్షిత్, విశాఖ ధిమాన్ జంటగా నటిస్తున్న యూత్‌ఫుల్ జెన్‌జెడ్ లవ్ డ్రామా 'రోమియో జూలియట్'. భార్గవ్ మాచర్ల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో వైవా హర్ష, సిరి హనుమంత్, ప్రసాద్ బెహరా, ప్రభాస్ శ్రీను, అజయ్ ఘోష్, అజయ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. నవ రస ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై సందీప్ ఎన్, వెంకటేశ్వరరావు చల్లగుల్ల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. గద్దం రాకేష్‌రెడ్డి, రుద్రదేవ్ మాడిరెడ్డి సహ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.

సాధారణంగా తెలుగు సినిమాలు ఫస్ట్ షో పడే వరకు కథను, కథలోని కీలక అంశాలను సీక్రెట్‌గా ఉంచుతాయి. అయితే 'రోమియో జూలియట్' మేకర్స్ మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరించారు. సినిమా థియేట్రికల్ రిలీజ్‌కు దాదాపు నాలుగు వారాల ముందే.. ఈరోజు చిత్రంలోని స్టోరీ రివీల్ వీడియోను విడుదల చేశారు. అక్టోబర్ 23, 2026న థియేటర్లలోకి రానున్న ఈ సినిమా కథలోని కోర్ పాయింట్‌ను ముందుగానే ప్రేక్షకులకు పరిచయం చేయడం టాలీవుడ్‌లో అరుదైన ప్రయత్నంగా చెప్పొచ్చు. తమ కంటెంట్, డిఫరెంట్ నెరేటివ్‌పై టీమ్‌కు ఉన్న నమ్మకాన్ని ఈ నిర్ణయం ప్రతిబింబిస్తోంది. మరో ప్రత్యేకత ఏమిటంటే.. వరల్డ్ రెబల్స్ డే సందర్భంగా, రెబల్ స్టార్ ప్రభాస్ పుట్టినరోజునే 'రోమియో జూలియట్' థియేటర్లలోకి రానుంది. ప్రభాస్ తన ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఈ స్టోరీ రివీల్ గ్లింప్స్‌ను విడుదల చేసి.. చిత్ర బృందానికి బెస్ట్ విషెస్ తెలిపారు. గ్లింప్స్ విషయానికి వస్తే.. ఇందులో హీరో ఒక లోకల్ గన్ డీలర్‌ను కలసి ఓ ఆయుధాన్ని కొనుగోలు చేయడానికి ప్రయత్నిస్తాడు. ఓ అమ్మాయిని చంపాలనే ఉద్దేశంతో ఆ ఆయుధాన్ని కొనుగోలు చేయాలని చూస్తాడు. అక్కడి నుంచి కథ మొదరన్ రిలేషన్స్ చుట్టూ తిరిగే కొత్త ప్రపంచాన్ని పరిచయం చేస్తుంది. వన్ నైట్ స్టాండ్, హుక్‌అప్, ఫ్లింగ్, బెంచింగ్, సిట్యుయేషన్‌షిప్, బాయ్ బెస్ట్ఫీ వంటి నేటి రిలేషన్‌షిప్ టెర్మ్స్‌ను హీరో వివరించే విధానం ఆసక్తికరంగా ఉంది. దీంతో 'రోమియో జూలియట్' ఒక సాధారణ లవ్ స్టోరీ కాదనే విషయం స్పష్టమవుతోంది. ప్రస్తుత జెన్‌జెడ్ తరం ప్రేమను, రిలేషన్‌షిప్స్‌ను, గొడవలు, బ్రేకప్స్‌ను ఎలా చూస్తోంది? సిట్యుయేషన్‌షిప్స్, సోషల్ మీడియా, పబ్లిక్ బ్రేకప్స్, మారుతున్న రిలేషన్‌షిప్ అంశాలు కథలో కీలకంగా ఉండనున్నాయి. ముఖ్యంగా 18 నుంచి 25 ఏళ్ల వయసున్న యువతను టార్గెట్ చేస్తూ.. వాళ్లకు తెలిసిన భాష, రిలేషన్‌షిప్ డైనమిక్స్‌తో కథను తెరకెక్కించినట్లు గ్లింప్స్ చూస్తే అర్థమవుతోంది. బోల్డ్ ప్రిమైజ్, కాంటెంపరరీ ట్రీట్‌మెంట్‌తో విడుదలైన ఈ స్టోరీ రివీల్ గ్లింప్స్ ఇప్పటికే ఆన్‌లైన్‌లో ఆసక్తిని పెంచుతోంది. జెన్‌జెడ్ రిలేషన్‌షిప్స్‌ను డిఫరెంట్ యాంగిల్‌లో చూపించే ప్రయత్నంగా 'రోమియో జూలియట్' ఆసక్తిని రేకెత్తిస్తోంది. 'రోమియో జూలియట్'కు భార్గవ్ మాచర్ల, ప్రశాంత్ రాఫతి కథ అందించారు. గోపి సుందర్ సంగీతం సమకూరుస్తున్నారు. అభిరాజ్ నాయర్ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, యువ కిరణ్ ఎడిటింగ్. కార్తా ప్రొడక్షన్స్ ధీరజ్ పొనుగోటి, ప్రకీర్తి ఉప్పల పాటి ప్రొడక్షన్ డిజైన్. తారాగణం: హర్షిత్, విశాఖ ధీమాన్, వైవా హర్ష, సిరి హనుమంత్, ప్రసాద్ బెహరా, ప్రభాస్ శీను, అజయ్ ఘోష్, అజయ్

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.